విలేఖరులు కావలెను
రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 238 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 29 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 238 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 29 SUNDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# అమరుల కుటుంబాలకు రూ. 2 కోట్లు.. హరియాణాలో కాంగ్రెస్ మేనిఫెస్టో

చండీగఢ్: హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ తీవ్రంగా యత్నిస్తోంది. ఓటర్లను ఆకట్టుకునేలా పలు హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది.రైతుల సంక్షేమం, అమరవీరుల కుటుంబాలను ఆకట్టుకునేలా దీన్ని రూపొందించింది. హరియాణా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ హుడా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ మేనిఫెస్టోను విడుదల చేశారు.ఇటీవల ఏడు గ్యారంటీలతో మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్.. పలు హామీలతో మరో మేనిఫెస్టోను రూపొందించింది. రైతుల సంక్షేమం కోసం ఓ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. దీంతో పాటు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాలకు రూ. 2 కోట్లను ప్రకటించింది. మూడు సాగు చట్టాల రద్దు కోసం జరిగిన పోరాటంలో అమరులైన రైతులకు స్మారక చిహ్నం ఏర్పాటు చేయడంతో పాటు 736 మంది రైతులకు అమరవీరుల హోదా ఇస్తామని తెలిపింది. బాధిత కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది.రైతుల అభివృద్ధి కోసం సబ్సిడీపై డీజిల్ అందిస్తామని.. అందుకోసం డీజిల్ కార్డులను జారీ చేస్తామని పేర్కొంది. పరువు హత్యలు, ఇతర నేరాలను నివారించేందుకు కఠిన చట్టాలను రూపొందిస్తామని.. హరియాణాను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చింది. అందుకోసం డీ-అడిక్షన్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని పేర్కొంది.కాంట్రాక్టు ఉద్యోగాల కోసం భాజపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హరియాణా కుశాల్ రోజ్‌గార్ నిగమ్'ను రద్దు చేస్తామని పేర్కొంది. పేపర్ లీక్ సమస్యలను పరిష్కరించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. ఫలితాలు 8న విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్, భాజపాతో సహా ఇతర పార్టీలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఇటీవల ఏడు గ్యారంటీలతో మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్.. తాజాగా మరోసారి హామీల వర్షం కురిపించింది.

## తమిళనాడులో టాటా మోటార్స్ కొత్త ప్లాంట్.. శంకుస్థాపన చేసిన స్టాలిన్



రాణిపేట్ (తమిళనాడు): ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ తమిళనాడులో కొత్త కర్మాగారం ఏర్పాటు చేస్తోంది. స్పోర్ట్స్ కార్లు, ఎస్‌యూవీల తయారీకి ఉద్దేశించిన ఈ ప్లాంట్‌కు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ శనివారం శంకుస్థాపన చేశారు.సుమారు రూ.9వేల కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్లాంట్‌లో టాటా మోటార్స్, జాగ్వార్ ల్యాండ్ రోవర్‌కు చెందిన తదుపరి తరం వాహనాలు తయారుచేయనున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది.దశలవారీగా ఈ కర్మాగారం అందుబాటులోకి రానుందని టాటా మోటార్స్ తెలిపింది. ఏడాదికి 2.50 లక్షల యూనిట్ల తయారీ సామర్థ్యంలతో దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. చెన్నైకి 115 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాణపాక్కంలో ఏర్పాటు చేస్తున్న ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌తో పాటు, డీఎంకే మంత్రులు దురై మురుగన్, టీఆర్‌బీ రాజా, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్, టాటా మోటార్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఇక్కడ తయారైన కార్లను దేశీయంగా విక్రయించడంతో పాటు విదేశాలకూ ఎగుమతి చేస్తామని టాటా మోటార్స్ తెలిసింది. రాష్ట్రంలో కార్ల తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయడం పట్ల సీఎం స్టాలిన్ హర్షం వ్యక్తంచేశారు. తమిళనాడుతో టాటా గ్రూప్‌ది చాలా ఏళ్ల అనుబంధం అని, తమ గ్రూప్ కంపెనీలు ఎన్నో ఇక్కడి నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నాయని చంద్రశేఖరన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్లాంట్ వల్ల సుమారు 5వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగం.. విచారణ చేపట్టిన సిట్

తిరుమల : శ్రీవారి లడ్డు తయారీలో వినియోగించే కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్).. తన విచారణ చేపట్టింది.తొలుత సిట్ సభ్యులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కమిటీకి నేతృత్వం వహిస్తున్న గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, తిరుపతి ఏఎస్పీ వెంకట్రావు, డీఎస్పీలు సీతారామారావు, శివ నారాయణ స్వామి, సీఐలు సత్యనారాయణ, ఉమామహేశ్వర్, సూర్యనారాయణ స్వామివారి సేవలో పాల్గొన్నారు. స్వామి దర్శనానంతరం తితిదే అధికారులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఆలయం వెలుపల సహస్ర దీపాలంకరణ సేవ, ఉత్సవమూర్తులను త్రిపాఠి దర్శించుకున్నారు. తిరుమల నుంచి బయలు దేరిన సిట్ సభ్యుల బృందం పద్మావతి అతిథి గృహానికి చేరుకొని సమావేశం కానుంది. మూడు రోజులపాటు తిరుపతిలో బస చేయనున్న సిట్ అధికారులు దర్యాప్తు కొనసాగించనున్నారు.

## టాటా మొబైల్ తయారీ కేంద్రంలో పేలుడు.. భారీగా ఎగిసిపడిన మంటలు



కోయంబత్తూరు: తమిళనాడులోని టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఫ్యాక్టరీలోని రసాయన గోదాములో పేలుడు సంభవించడంతో ఈ ఘటన జరిగింది.

**పెద్దఎత్తున మంటలు ఎగసిపడ్డాయి.**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణగిరి జిల్లా ఉద్దానపల్లిలోని టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (టీఈపీఎల్)లో గల మొబైల్ ఫోన్ యాక్సెసరీస్ పెయింటింగ్ యూనిట్‌లోని రసాయన గోదాములో శనివారం ఉదయం 5.30 గంటలకు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన సిబ్బంది గోదాములో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ సురక్షితంగా బయటకు తరలించారు. ప్రమాదం ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని ఏడు ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలు అదుపులోకి తెచ్చారు. ఈ కంపెనీలో TEPL సంస్థ ఐఫోన్లలో వాడే వివిధ ఉపకరణాలను ఉత్పత్తి చేస్తోంది. సుమారు 4,500 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో రాత్రిపూట విధుల్లో ఉన్న ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వారు వెంటనే అప్రమత్తమవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు పేర్కొన్నారు. పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో కొందరు ఉద్యోగులు శ్వాస సంబంధిత ఇబ్బందులను ఎదుర్కొన్నా రని, వారిని ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ప్రభావిత ప్రాంతంలో 100 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించినట్లుగా ఎస్పీ తంగదురై వెల్లడించారు.

## ముగిసిన నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలు



బాపట్ల ,సెప్టెంబర్ 28 ( డెల్టా దర్బార్) 68వ స్కూల్ గేమ్స్ నియోజకవర్గ స్థాయి ఎంపికలు కబడి, కోకో, వాలీబాల్,షటిల్ బ్యాడ్మింటన్, చెస్, యోగా నందు అండర్ 14, 17 బాల బాలిక విభాగంలో శనివారం మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించారు. ఎంపిక కాబడిన క్రీడాకారులు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి ఎంపికల్లో పాల్గొంటారు. బాపట్ల, కర్లపాలెం,పిట్టలవానిపాలెం మండలాల నుంచి సుమారు 500 మంది క్రీడాకారులు వివిధ విభాగాలలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి కె. నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల కుమార్ పాల్గొని క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ ఆటలు కూడా పిల్లలకు అవసరం శారీరకంగా మానసికంగా ఎదగాలంటే ఆటలు ప్రధాన పాత్ర పోషిస్తాయి, గెలుపు ఓటమిలో కాకుండా ఆటలలో పాల్గొనటమే ముఖ్యం.ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఆటలో పాల్గొని శారీరక దారుఢ్యాన్ని మానసిక ఆరోగ్య కలిగి ఉండాలి.గెలుపు లక్ష్యంగా కాక ఆనందం కొరకు కూడా ఆటలు ఆడాలని సూచనలు ఇచ్చారు. కబడ్డీ,కోకో,వాలీబాల్, చెస్, యోగ,షటిల్ బ్యాడ్మింటన్ అండర్ 14, 17 బాయ్స్, గర్ల్స్ నాలుగు కేటగిరీలో, నియోజకవర్గస్థాయిలో జట్లే ఎంపిక చేయడం జరిగింది . కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని రాజేశ్వరి, మండల విద్యాశాఖ అధికారులు: నిరంజన్,ప్రసాద్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎస్.కె. కరిముల్లా, బాపట్లనియోజకవర్గ కోఆర్డినేటర్ కత్తి శ్రీనివాసరావు, మండల కోఆర్డినేటర్లు రాంబాబు, తిరుపతిరావు, ప్రశాంత్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పూటకో మాట జగన్‌కు అలవాటు: హోంమంత్రి అనిత



మంగళగిరి: పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందని ఏపీ హోంమంత్రి అనిత విమర్శించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారు. నోటీసులు ఇచ్చారంటూ అబద్ధాలు చెబుతున్నారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా? ఆయన్ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే? తిరుమల వెళ్లేందుకు జగన్‌కు ఇష్టం లేదు. డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేసుకున్నారు. ప్రసాదం ఇస్తే పక్కన పెట్టేవాళ్లు రుచి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది.లడ్డూ రుచిపై మాట్లాడిన జగన్.. ఏరోజైనా తిరుమల లడ్డూ తిన్నారా? ఆయనకు ప్రసాదం ఇస్తే టిష్యూ పేపర్‌లో చుట్టి పక్కన పెట్టేస్తారు. అక్షింతలు వేస్తే దులుపేసుకున్న సందర్భాలు ఎన్నో చూడలేదా? డిక్లరేషన్ ఇవ్వమంటే దళితుల అంశాన్ని ముడిపెడు తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. మానవత్వంపై ఆయన మాట్లాడుతుంటే.. ఆ పదమే సిగ్గుపడుతుంది. శుక్రవారం జగన్ పర్యటన సందర్భంగా ఒక్కరినైనా బైండోవర్ చేశామా? సెక్షన్ 30 యాక్ట్ చేస్తే తనకే అది జారీ చేసినట్లు కథలు అల్లారు" అని అనిత తెలిపారు.

## వైకాపా పాలనలో జరిగిన గనుల దోపిడీపై విచారణ జరపాలి : వైఎస్ షర్మిల



విజయవాడ: వైకాపా ప్రభుత్వ పాలనలో జరిగిన గనుల దోపిడీపై గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి లాంటి తీగలే కాదు, పెద్ద డొంకలు కూడా కదలాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్‌లో ఉన్నా.. విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. రూ.2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకట్ రెడ్డి అయితే.. తెరవెనుక ఉండి, సర్వం తానై, రూ.వేల కోట్లు కాజేసిన ఆ ఘనాపాటి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుని తిన్నారని ఆరోపించారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారని, టెండర్లు, ఒప్పందాలు, నిబంధనలన్నీ బేఖాతరు చేసి.. అనుకున్న కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. ఎన్‌జీటీ నిబంధనలను తుంగలో తొక్కారని షర్మిల విమర్శించారు.రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులు సొంత ఖజానాకు తరలించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ కుంభకోణంపై ఏసీబీ విచారణతో పాటు.. పూర్తి స్థాయిలో సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న చేపలను ఆడించి సొమ్ము చేసుకున్న పెద్ద తిమింగలాన్ని పట్టుకొనేలా దర్యాప్తు జరగాలని కూటమి సర్కార్‌ను డిమాండ్ చేస్తున్నామన్నారు. సహజ వనరుల దోపిడీపై సీబీఐ విచారణ జరగాలన్నారు.

## లడ్డూలో కల్తీ నెయ్యి పాపం జగన్‌దే : మంత్రి సత్యకుమార్



ధర్మవరం : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించిన పాపం వైకాపా అధినేత జగన్‌దే అని.. ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన బంధువులైన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలను తితిదే ఛైర్మన్లుగా, తనకు అనుకూలమైన అధికారి ధర్మారెడ్డిని ఈవోగా నియమించారని చెప్పారు.

## గాదె యువసేన ఆధ్వర్యంలో తిరుమల పవిత్రత పై ప్రత్యేక పూజలు



రాయల్ జర్నలిజం,పిట్టలవారిపాలెం,సెప్టెంబర్ 28: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు గాదె మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో తిరుమల పవిత్రతను శ్రీవారి లడ్డు ప్రసాదం విశిష్టతను భక్తుల మనోభావాలను కాపాడాలని పిట్టలవారిపాలెం మండల కేంద్రంలో గాదె యువసేన ఆధ్వర్యంలో గ్రామదేవత శ్రీ బండ్లమ్మ తల్లి అమ్మవారి దేవాలయము నందు పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో గోవతోటి విజయ్,దేగల రవిరెడ్డి, దోమ తిరుమలరెడ్డి,అలవల అశోక్ రెడ్డి,కుంచల కిరణ్ కుమార్ రెడ్డి, పులి నాగేశ్వరరావు,దేగల దుర్గారెడ్డి,గాదె యువసేన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నిషేధిత భూముల క్రయవిక్రయాలు క్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్లు జరిగాయి

### బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం,బాపట్ల, సెప్టెంబర్ 28:నిషేధిత భూముల జాబితా 22 ఏ నుంచి 22ఇ వరకు జరిగిన భూమి రిజిస్ట్రేషన్, బదలాయింపులన్నీ బాపట్ల జిల్లాలో చట్టబద్ధంగానే సాగాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సి సి ఎల్ ఏ కు తెలిపారు. రాజధాని నుంచి సిసిఎల్ఏ, రెవిన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన కలెక్టర్ జిల్లాలో భూముల పరిస్థితిని ఆయన దృష్టికి హాతీసుకెళ్లారు.హా నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల క్రయవిక్రయాలు, క్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్లు జరిగాయని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాలో నిషేధిత భూముల జాబితా నుంచి 6,363 ఎకరాలు తొలగించగా అసైన్డ్ భూములు 818 ఎకరాలు రిజిస్ట్రేషన్ జరగ్గా, 25 ఎకరాలు చట్టబద్ధంగానే బదలాయింపులు జరిగాయన్నారు. అలాగే చుక్కల భూమి కింద 1,089 ఎకరాలు తొలగించగా 23 ఎకరాలు చట్టబద్ధంగానే మార్పిడి జరిగాయన్నారు. 178 ఎకరాల ల్యాండ్ రికార్డ్స్ చట్ట ప్రకారమే మార్పులు చేసినట్లు వివరించారు. సర్వీస్ ఇనామ్ భూములలో ఎలాంటి మార్పులు జరగలేదని ఆయన తెలిపారు. మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు నియమించి ఒక ప్రాంతానికి సంబంధించిన దస్త్రాలను మరొక ప్రాంతానికి చెందిన విఆర్వోలతో విచారణ జరిపిం చామన్నారు. విచారణ పక్కాగా నిర్వహించామని తహసీల్దా ర్లతో ధ్రువీకరణ పత్రాలు తీసుకున్నట్లు కలెక్టర్ సి సి ఎల్ ఏ దృష్టికి హాతీసుకువెళ్లారు.వీక్షణ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, కె ఆర్ ఆర్ సి ఉప కలెక్టర్ లక్ష్మీకుమారి, తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## వంకర బుద్ధులు మారవా?

ఏదో వంకన కులమతాల కుంపట్లు రాజేసే పనికి పాల్పడవద్దని సర్వోన్నత న్యాయస్థానం చెప్పిన హితవు కూడా ప్రభుత్వాల చెవికెక్కడంలేదు. ఇందుకు ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాల పోకడలు నిదర్శనం. కావడ్ యాత్ర సాగే పొడవునా ఆహారం, ఇతర తినుబండారాలు విక్రయించే వ్యాపారులు తమ పేర్లను తెలిపే బోర్డుల్ని ప్రదర్శించాలని ఉత్తరప్రదేశ్ పోలీసు విభాగం జారీ చేసిన హుకుంను మొన్న జూలైలో సుప్రీంకోర్టు నిలిపి వేయగా, దాన్ని వమ్ము చేస్తూ వేరే మార్గంలో అమలు చేయటానికి అక్కడి ప్రభుత్వం పూనుకోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. యూపీని చూసి మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు సైతం వాతలు పెట్టుకున్నాయి. అవి కూడా బీజేపీ ప్రభుత్వాలే. కానీ ఈ మాదిరి ధోరణులకు వ్యతిరేకమని చెప్పే కాంగ్రెస్ నేతృత్వంలోని హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం సైతం ఈ ప్రయత్నమే చేయటం మరింత దిగ్భ్రాంతిని కలిగిస్తుంది. ఒక మంత్రి తెలిసీ తెలియక ఏదో అన్నారని కాంగ్రెస్ సంజాయిషీ చెబుతున్నా ఆత్మవిమర్శ చేసుకోవటం ఆ పార్టీ బాధ్యత. ఎవరూ కుల మతాలను ఎంచుకుని పుట్టరు. కానీ పుట్టకనుబట్టి వివక్ష ప్రదర్శించే దురాచారం మన దేశంలో రాజ్యాంగం నిషేధించినా కొనసాగుతూనేవుంది. దహనకాండకు దిగే వ్యక్తులను దుస్తుల్ని బట్టి పోల్చుకోవచ్చని అయిదేళ్లక్రితం ప్రధాని నరేంద్ర మోదీ అన్నప్పుడు దుమారం రేగింది. అప్పటికి పౌరసత్వ సవరణ చట్టంపై కొనసాగుతున్న ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ఆ వ్యాఖ్యలు చేశారు. దుస్తులే కాదు... ఇంటిపేర్లూ, పేర్లూ, పేర్లచివరవుండే తోకలు, తినే తిండి కూడా సమస్యాత్మకం కావటం వర్తమానంలో ఎక్కువైంది. దీన్నంతటినీ గమనించబట్టే యూపీ పోలీసుల ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. ఇలాంటి ఉత్తర్వులిచ్చే అధికారం పోలీసు విభాగానికిఉండదని చెబుతూనే తోపుడు బండ్లు, ధాబాలు, హొటళ్ల యజమానులు స్వచ్ఛందంగా తమ పేర్లు ప్రదర్శించదల్చుకుంటే అభ్యంతరంలేదని, అయితే బలవంతంగా ఆ పని చేయించరాదని సుప్రీంకోర్టు అప్పట్లో తెలిపింది. ఇప్పుడు ఏకంగా ఆహార భద్రత, ప్రమాణాల చట్టం సవరణ మాటున యూపీ సర్కారు దాన్ని అమలుచేయడానికి పూనుకుంటున్నది. ఆహారంలో కల్తీ జరగకుండా, అపరిశుభ్రత లేకుండా చూడటం తన ఉద్దేశమంటున్నది. హిమాచల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి విక్రమాదిత్య సింగ్ సైతం ఆ బాణీనే వినిపిస్తున్నారు. రాష్ట్రంలో ఇటీవల మతఘర్షణలు చెలరేగటం వెనక ఆహారపదార్థాల విక్రయానికి సంబంధించి బలమైన చట్టం లేకపోవటమే కారణమని ఆయనకు అనిపించిందట! యూపీఏకు ఆవును చేరిస్తే అది ఎన్డీయే అవుతుందని చాన్నాళ్లక్రితం ఎవరో చమత్కరించారు. తమ చాపకిందకు నీళ్లు రాబోతున్నాయని చివరాఖరులో అర్థమయ్యాక హిందూ ఓటు బ్యాంకును కాపాడుకోవటానికి ఆనాటి యూపీఏ సర్కారు వేసిన అనేక పిల్లిమొగ్గలు చూశాకే అలాంటి వ్యాఖ్యానాలు వినబడ్డాయి. ఆ మన స్తత్వం పార్టీలో ఇంకా సజీవంగా ఉండటంవల్లే విక్రమాదిత్యసింగ్ ఇలా అన్నారా లేక సీఎం రేసులో భంగపడి కేబినెట్ పదవితో సరిపెట్టుకోవటం జీర్ణించుకోలేక వివాదాస్పదంగా మాట్లాడారా అన్నది ఆ పార్టీ తేల్చుకోవాలి. ఆహార విక్రయ దుకాణాల దగ్గర యజ మానుల పేర్లుండాలన్న అంశంలో కమిటీ వేశామని, ఇంతకుమించి ముందుకుపోలేదని కాంగ్రెస్ ప్రతినిధి ఇస్తున్న వివరణ సందేహాలను తగ్గించకపోగా పెంచింది. పార్టీకంటూ ఒక సిద్ధాంతం, విధానం ఉందా లేదా? యూపీ నిర్ణయాన్ని నిర్ణయాన్ని పార్టీ వ్యతిరేకించినప్పుడు వేరే రాష్ట్రంలో ఆ పార్టీ ప్రభుత్వం సరిగ్గా అదే పనికి పూనుకోవటంలోని మతలబేమిటి? పేర్లు కాదు... వారి వారి గుర్తింపు కార్డులు ప్రదర్శించాలన్న ప్రతిపాదన వచ్చిందని మరో సంజాయిషీ. ఏమైతేనేం... మతంపేరిట విద్వేషాలు సృష్టించటమే అంతరార్థంగా కనబడుతోంది. దుకాణంలో విక్రయించే ఆహార పదార్థాలు పరిశుభ్రమైనవని, ప్రామాణికమైనవని విశ్వసిస్తేనే వాటిని జనం కొనుక్కుతింటారు. కానీ ఆ నమ్మకాన్ని వమ్ము చేయటమే మన దేశంలో కనిపిస్తుంది. ఈ విషయంలో అవసరమైన చట్టాలున్నాయి. ఆ నిబంధనలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకునే విభాగాలు ఉంటున్నాయి. కానీ వాటిని పకడ్బందీగా అమలు చేయటానికి సిద్ధపడని ప్రభుత్వాలు ఆ వంకన విభజన రాజకీయాలకు తెరతీస్తున్నాయి. ప్రత్యర్థులను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అలవికాని హామీలిచ్చి అధికారంలోకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అందరూ ఎంతో భక్తివిశ్వాసాలతో స్వీకరించే లడ్డూపై ఎలాంటి దుష్ప్రచారం చేసిందో దేశమంతా చూస్తూనే వుంది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ తెలివితక్కువ చర్యను స్ఫూర్తిగా తీసుకున్నట్టు కనబడుతోంది. మనుషుల పేర్లనుబట్టి, వారి ఆహారపుటలవాట్లనుబట్టి వారి మతాలను తెలుసుకోవటం సులభ మవుతుందన్నది వాస్తవమే కావొచ్చు. కానీ వారు విక్రయించే పదార్థాలు సమస్తం కేవలం ఆ కారణంతో మంచివి, ప్రామాణికమైనవి లేదా అపరిశుభ్రమైనవి ఎలా అవుతాయో అనూహ్యం. విపరీత పోకడలున్నవారికి తప్ప ఇటువంటి ఆలోచనలు రావు. సొంతంగా ఎటూ ఉన్నతమైన ఆలోచనలు రావు. కనీసం రాజ్యాంగాన్ని అనుసరించి మాత్రమే పాలించాల్సినవారు సర్వోన్నత న్యాయస్థానం హితవు చెప్పాకైనా మారాలికదా! వ్యక్తులుగా వక్రమార్గాలు వెదుక్కోవటం మానవ స్వభావమని సరిపెట్టుకోవచ్చు. రాజ్యం అటువంటి పనులకు పూనుకుంటే అంతిమంగా అరాచకానికి దారితీస్తుంది. కనుక మతిమాలిన చేష్టలను ఇకనైనా మానుకోవాలి.

# స్వామీ చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు...

**తిరుమల పవిత్రపై చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాయచోటి నియోజక వర్గం లోని ఆలయాలలో ముమ్మరంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహణ...**

**వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా పాప ప్రక్షాళన పూజలు**

రాయల్ జర్నలిజం, సంబేపల్లి, సెప్టెంబర్ 28:-తిరుమల పవిత్రపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాయచోటి నియోజక వర్గం లోని ఆలయాలలో ప్రత్యేక పూజలు,అభిషేకాలును వైఎస్ఆర్ సిపి శ్రేణులు నిర్వహించారు. వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల వైఎస్ఆర్ సిపి నాయకుల సమక్షంలో ముమ్మరంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన పాపానికి ప్రక్షాళన పూజలు జరిగాయి. వెంకటేశ్వర స్వామీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలంటూ ప్రార్థనలు చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో ఎటువంటి కల్తీ జరగకున్నా కానీ జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ దుర్బుద్ధితో దుష్ప్రచారం చేస్తుండడం హేయమైన చర్యగా వైఎస్ఆర్ సిపి నాయకులు పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను, స్వామి వారి ప్రసాదం విశిష్టతను ,శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవాన్ని , టిటిడి పేరు ప్రఖ్యాతులను చంద్రబాబు మంటగలుపుచూ, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుండడం దారుణమని పేర్కొన్నారు.

**జగన్ పాలనలో ఆలయాలకు మహర్దశ...**

ఎన్నడూ లేని విధంగా రాయచోటి నియోజక వర్గంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి కృషితో ఆలయాల అభివృద్ధికి నిధుల వెల్లువ...సిజిఎఫ్ నిధుల ద్వారా 20 ఆలయాలు, తిరుమల శ్రీవాణి ట్రస్టు ద్వారా 76 ఆలయాలు, ధూపదీప నైవేద్యం ద్వారా ఆలయాల అభివృద్ధి జగన్ పాలనలో గడికోట శ్రీకాంత్ రెడ్డి కృషితోరాయచోటి నియోజక



వర్గంలోని ఆలయాలకు మహర్దశ కల్గింది. ఎన్నడూ లేని విధంగా రాయచోటి నియోజక వర్గంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి కృషితో ఆలయాల అభివృద్ధికి నిధులు వెల్లువలా వచ్చాయి. నియోజక వర్గంలో సిజిఎఫ్ నిధుల ద్వారా 20 ఆలయాలు, తిరుమల శ్రీవాణి ట్రస్టు ద్వారా 76 ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు కాగా, ధూపదీప నైవేద్య పథకం ద్వారా పెద్దఎత్తున ఆలయాల నిర్వహణకు నిధులు మంజూరయ్యాయి. ఆలయాల నిర్మాణాలతో అపర శ్రీకృష్ణ దేవరాయలు గా జగన్ పేరొందారు అన్నారు. రాయచోటి లోని దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ భద్రకాళీ సమేతవీరభద్ర స్వామి ఆలయానికి రూ 1.58 కోట్ల నిధులుతో పశ్చిమ రాజగోపురం, రూ 40 లక్షల నిధులుతో మాడ వీధులు,రూ 33 లక్షలతో గర్భగుడి ,విమాన గోపురం తదితర అభివృద్ధి పనులు, సంబేపల్లె మండలంలోని గుహేశ్వరి పసుపతినాధ ఆలయం: రూ 1.22 కోట్లు,శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం: రూ 1.18 కోట్లు,శెట్టిపల్లె గ్రామం తిమ్మక్క గారిపల్లె వద్ద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం: రూ 1.50 కోట్లు,దేవపట్ల గ్రామంలోని దేవపట్లమ్మ తల్లి: రూ 1 కోటి, శెట్టిపల్లె గ్రామంలోని పెద్ద బిడికి లో రూ 25 లక్షలుతో సీతారాముల లక్ష్మణ ఆలయం, రూ 26 లక్షలుతో మారెమ్మ ఆలయ ప్రకారం మరియు ఫ్లోరింగ్ నిర్మాణం,చిన్నమండెం మండలంలోమండెం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం: రూ 1.50 కోట్లు, మల్లూరమ్మ ఆలయం: రూ 98 లక్షలు, మల్లూరు కొత్తపల్లె కోదండ రామాలయం: రూ 50 లక్షలు,

**లక్కిరెడ్డిపల్లె మండలంలో...**

అనంతపురం గంగమ్మ ఆలయానికి సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు,గాలివీడు మండలంగాలివీడులో రామాలయ రాజగోపురం, ప్రహరీ నిర్మాణం: రూ 80 లక్షలు, పందికుంట లో వెంకటేశ్వర స్వామి ఆలయ , నిర్మాణానికి రూ 50 లక్షలు, పలు గ్రామాలలో ఆలయాల నిర్మాణాలకు నిధుల మంజూరు. రాయచోటి రూరల్ మండలం లోని బొట్లచెరువులో చౌడేశ్వరీ ఆలయ నిర్మాణానికి రూ 90 లక్షలు,యండపల్లె గ్రామంలోని భైరవ స్వామి ఆలయానికి రూ 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం, ప్రభుత్వ భూమిని 19.56 ఎకరాల భూములను దేవాదాయ శాఖలోని స్వాధీనం,పలు గ్రామాలలోని ఆలయాల నిర్మాణాలకు నిధుల మంజూరు. రామాపురం మండలంలోని పలు గ్రామాలలోని ఆలయాల నిర్మాణాలకు పెద్దఎత్తున నిధులు మంజూరు అయ్యాయి అని తెలియజేశారు.

# విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతి



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం), సెప్టెంబర్ 28: విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతి మరియు నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువాల జయంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వాయల్పాడు మండలం గండబోయినపల్లిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 14 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర సంగ్రామంలో భగత్ సింగ్ పాల్గొన్నారని, తన స్నేహితులైన రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి పలు ఉద్యమాలలో పాల్గొన్నాడని, పోలీస్ అధికారిని కాల్చి చంపినందుకు ముగ్గురికి కోర్ట్ ఉరిశిక్ష విధించిందని, ముగ్గురు అమరులై పౌరుషానికి, త్యాగానికి, స్వాతంత్రేచ్ఛకు ప్రతీకగా ప్రజల గుండెల్లో ఈనాటికి నిలిచారన్నారు. ఆధునిక తెలుగు కవులలో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా అన్నారు. చిన్నతనంలో తక్కువ కులం వాడు కావడంతో పాఠశాలలో ఎన్నో అవమానాల్ని జాషువ ఎదుర్కొన్నాడని తనని హేళన చేసే వారిపై తిరగబడే వారన్నారు, పలు ఉద్యోగాలు చేసిన జాషువా ఎనిమిది నాటకాలు,,మూడు నవలలు, పద్య కావ్యాలు, ఏడు ఖండకవ్యాలు రచించారన్నారు. ఫిరదౌసి, గబ్బిలం జాషువాకి కీర్తి ప్రతిష్టలు తెచ్చాయన్నారు. 1964 లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలిగా నియమితుడయ్యారని, 1970లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాపూర్ణ బిరుదుతో సత్కరించిందన్నారు, అదే సంవత్సరంలో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం అందజేసిందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రెడ్డి మోహన్, ఉపాధ్యాయులు మురళి, శ్రీకాంత్, కిషోర్, శేఖర్, శ్రీలత, సిలార్ బి, ఉషారాణి, రూప, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత భారత నౌకా దళంలో చేరాలి

- **ఎన్.సి.సి. ఆధ్వర్యంలో ప్రపంచ సముద్రయాన దినోత్సవం**
- **ఇంచార్జి హెచ్.ఎం.వెంకట రమణప్ప**



రాయల్ జర్నలిజం, (వాల్మీకిపురం), సెప్టెంబర్ 28:వాల్మీకిపురం స్థానిక పి.వి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిత్తూరు 35వ ఆంధ్రా బెటాలియన్ ఎన్.సి.సి. వారి ఆధ్వర్యంలో ప్రపంచ సముద్రయాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి హెచ్.ఎం. వెంకట రమణప్ప మాట్లాడుతూ భారతదేశం ద్వీపకల్ప దేశమని, సముద్రతీర ప్రాంతం ఎక్కువగా ఉందని, మన నౌకాదళం ప్రపంచంలో ఉత్తమంగా ఉందని అన్నారు. ఎన్నో యుద్ధాలలో శత్రుదేశాల బలగాలను త్రిప్పి కొట్టిందని, దేశరక్షణ వ్యవస్థలో నౌకాదళం కీలకంగా ఉందని అన్నారు. యువత భారత నౌకాదళంలో చేరటానికి ముందుండాలని అన్నారు. ఎన్.సి.సి. విద్యార్థులకు ప్రత్యేక రిజర్వేషన్ కూడా ఉందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. కేర్ టేక్ ఆఫీసర్ రవీంద్ర రెడ్డి, ఎన్.సి.సి. క్యాడెట్స్ పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు బుద్ధి మార్చాలి దేవుడా అని పూజలు చేస్తున్న వైయస్ఆర్సీపీ నాయకులు

రాయల్ జర్నలిజం రామాపురం: అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురంలోని శ్రీ హరిహర ఆలయంలో ఈరోజు జరిగిన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు కల్తీ వివాదంపై స్పందించిన వైఎస్ఆర్సిపి రామాపురం మండల ఎంపీపీ గడికోట జనార్దన్ రెడ్డి అధ్యక్షతన హరిహర ఆలయంలో పూజలు చేసి గౌరవ ముఖ్యమంత్రి వరులు నారా చంద్రబాబునాయుడు గారు బుద్ధిని మంచిగా మార్చాల స్వామి అని దేవుని ప్రార్థించి టెంకాయలను కొట్టినారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నో హిందూ దేవాలయాలకు సహాయక సహకారాలు అందించాడని ఆయన చెప్పారుజెడ్పిటిసి వెంకటరమణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నో గుడులకు ఎంతో డబ్బులు ఇచ్చారని ఆయన అన్నారుమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల లడ్డు విషయంలో కల్తీపై దుష్ప్రచారం చేయడం మంచిది కాదని



ఆయనను తిరుమలకు దైవదర్శనికి రాకుండా అడ్డుకోవడం సబబు కాదని అన్నారుఎంపీటీసీ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసంరావడానికి బయలుదేరుతున్న సమయంలో నాయకులను హౌస్ అరెస్ట్ చేసి జగన్మోహన్ రెడ్డి గారిని రాకుండా చేయడం చాలా దుర్మార్గ చర్య అని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవిశంకర్ రెడ్డి సర్పంచులు వెంకట్రాంరెడ్డి ముంగర సుబ్బయ్య ఆయుఖాన్ రఘు మరియు మండల నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదిరెడ్డి ఆంజనేయులు శ్రీధర్ రెడ్డి గోపాల్ రెడ్డి రెడ్డప్ప రెడ్డి మరియు ప్రజలు పాల్గొన్నారు

# విశ్వకవి సామ్రాట్ గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజంబాపట్ల, సెప్టెంబర్ 28 : జంట కవులుగా విఖ్యాతి నొందిన తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి చే కాలికి గండ పెండేరం తొడిగించుకున్న మహాకవి జాషువా అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ కొనియాడారు. శనివారంసాహితీ భారతి ఆధ్వర్యంలోహా బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన గుర్రం జాషువా 129వ జయంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు .జాషువా బాపట్లలో ఉన్న రోజుల్లో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు రావూరి శ్రీశైల పతికి చాలా సన్నిహితంగా ఉండే వార ని వీర శివాజీ అనే గ్రంథాన్ని శ్రీశైలపతికి అంకితం ఇచ్చారని తెలియజేశారు. ప్రజా కవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ గబ్బిలం అనే కావ్యం లో మానవ జీవితానికి సంబంధించిన వాస్తవాలను అద్భుతంగా విశ్లేషించారని తెలియచేశారు. వారు రుక్మిణి కళ్యాణం సూర్యోదయం గాంధీజీ కాందిశీకుడు ఫిరదౌసి ముంతాజ్ మహల్ క్రీస్తు చరిత్ర తెలుగు తల్లి వంటి అద్భుత రచనలు చేశారని వివరించారు. ప్రముఖ సాహితీవేత్త ఇబ్రహీం ఖలీలుల్లా మాట్లాడుతూ జాషువా పర్షియాకు సంబంధించిన కవి గురించి ఫిరదౌసీలో వర్ణించారని ,ముంతాజ్ మహల్ లో మొగలుల జీవన విధానాన్ని వర్ణించారని కాందశీకుడు బుద్ధ మహిమ వంటి రచనలలో బౌద్ధ మతాన్ని గురించి వివరించారని ధ్రువ విజయం రుక్మిణి కళ్యాణం వంటి రచనలు భారత సంస్కృతి గురించి వివరించాలని, క్రీస్తు చరిత్ర దావీదు విజయం వంటి రచనలలో క్రైస్తవ మతాన్ని గురించి వివరించారన్నారు .వారు ఒక మతానికి ఒక ప్రాంతానికి కట్టుబడలేదన్నారు. అందుకే వారు విశ్వకవి సామ్రాట్ గా సార్థక నామధేయులయ్యారని ప్రశంసించారు. ఈ సభలో ఎం జాకబ్ ఆదం షఫీ పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు తిరుపతి ప్రతిష్ట దిగజారింది

**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గం పరిశీలకులు**

రాయల్ జర్నలిజం, రాయచోటి సెప్టెంబర్ 28: జగన్ రెడ్డి ప్రభుత్వంలో దేవాలయాలపై దాడులు జరిగిన ఏకంగా రామతీర్థం నందు రాముని శిరచ్ఛేదం చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని గాజుల ఖాదర్బాషా తీవ్రంగా దుయ్యబట్టారు. శనివారం నాడు ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొవ్వు పదార్థాలు కలిపిన నెయ్యిని దిగమతి చేస్తున్నారన్నది ల్యాబ్ రిపోర్ట్ లో వాస్తవాలు తెలియ పరుస్తున్న కూడా సిగ్గు లేకుండా మాజీ ముఖ్యమంత్రి మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనం దేవుని ముందర నిలబడే ధైర్యం కూడా ఆయనకు లేదు తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాలన్నది రాజ్యాంగం ఆయన హయాంలో బాబా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడిచాడు కేవలం ఆయన రాజ్యాంగం అమలు అయ్యిందని తెలిపారు అదేవిధంగా ఆయన ఇప్పుడు కూడా నడుస్తున్నాడని తీవ్రంగా దియబెట్టారు అబద్ధం చెప్పి జగన్ రెడ్డి ప్రజలను మభ్యపెడుతున్నాడు జగన్ రెడ్డికి డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేదు తిరుమలలో అనాదిగా వస్తున్న సాంప్రదా యాలను ప్రతి ఒక్కరూ గౌరవించవలసిన అవసరం ఉన్నది దేవుడు ఎప్పటికీ జగన్మోహన్ రెడ్డి ని క్షమించడు జగన్ రెడ్డి మరియు ఆయన వైసీపీ నాయకులు వారు ఒక పాపాల పుట్ట ఎంతో పెరిగిపోయిందని చివరకు దేవుని కూడా వదిలిపెట్టలేదని తిరుమల కి వెళ్లే భక్తులు లడ్డు నాణ్యత లేదని లడ్డు చాలా చిన్నదిగా చేశారని పలుసార్లు సోషల్ మీడి యాలో చెప్పినా కూడా సుబ్బారెడ్డి భూమన



కరుణాకర్ రెడ్డి పట్టించుకోలేదని తెలిపారు చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ఆయన ఎవరి మనోభావాలను దెబ్బతీయకుండా అందరిని సమానంగా చూశారు జగన్ రెడ్డి కులాల మధ్య చిచ్చు పెట్టారు ఏదో ఒక రకంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏ తప్పు చేసిన దానిని తన సైకో బ్యాచ్ ద్వారా తప్పుడు ప్రకటనలతో ఫేక్ ప్రచారాలతో పబ్బం గడుపుకుంటున్నాడు గుడికి వెళ్లొద్దని చంద్రబాబు నాయుడు చెప్పలేదు దేవాలయాల వద్ద ర్యాలీతో వచ్చి రాజకీయం చేయవద్దు అని చెప్పారు ఆయనకు ఎవరు అడ్డుపడలేదు ఆయనే ఆయన చేసిన తప్పులను ప్రజలు అతనిని చీదరించుకుంటున్నారని అబద్ధాలకు తెర జగన్ రెడ్డి లేపారని తెలిపారు ఆయన పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారు మతిభ్రమించి మాట్లాడు తున్నారని చెప్పారు చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్రం లో అందరూ హాయిగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు సాంబశివారెడ్డి ఆంజనేయ రెడ్డి కొండ నాగరాజా రఫీ జావిద్ మట్లి శ్రీనివాసులు నాయుడు రోఫా పాల్గొన్నారు

# దేవదేవుని విషయంలో నిందలు ఆపి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : వైసిపి ఇన్చార్జ్ నిస్సార్ అహ్మద్



- స్వార్థ రాజకీయాలకు శ్రీవారిని వాడుకోవడం దురదృష్టకరం
- రాష్ట్రంలో మత కలహాలు సృష్టించాలనుకోవడం బాధాకరం
- పాలనలో వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్
- స్వామివారి ఆగ్రహం ప్రజలపై పడకూడదనే ప్రత్యేక పూజలు
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు వైసీపీ నాయకుల స్పష్టీకరణ
- వైసీపీ శ్రేణులతో కలిసి శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి,ఆలయంలో ప్రత్యేక పూజలు



మదనపల్లి // రామసముద్రం సెప్టెంబర్ 28 రాయల్ జర్నలిజం: మదనపల్లి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు మదనపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి నిస్సార్ అహ్మద్ ఆలయంలో వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు వైసీపీ ఇంచార్జ్ నిసార్ అహ్మద్ మరియు మదనపల్లి మున్సిపల్ చైర్మన్ మనుజ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.శ్రీవారి లడ్డూ విశిష్టతకు,తిరుమల



పవిత్రతకు కూటమి నేతలు భంగం కలిగించారని..చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేయడంతో పాటు స్వామివారి ఆగ్రహం రాష్ట్ర ప్రజలపై పడకూడదని ప్రార్థించామన్నారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం ఉదయం నియోజకవర్గ వ్యాప్తంగా నిమ్మనపల్లి,రామసముద్రం, మదనపల్లి అన్ని పంచాయతీల పరిధిలోన ఈ దైవ కార్యక్రమాలు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.వైసీపీ ప్రజా ప్రతి నిధులు,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**రామసముద్రం మండలంలో శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి మరియు రామాలయాలలో ప్రత్యేక పూజలు**

రామసముద్రం మండల కేంద్రంలో వైసిపి నాయకులు పెద్ద ఎత్తున శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి మరియు ఆర్ నడింపల్లి శ్రీ రామాలయంలో కాపల్లి లోకనాథ స్వామి ఆలయంలో మండల వ్యాప్తంగా వైసిపి నాయకులు కార్యకర్తల పెద్ద ఎత్తున స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం దేవాలయం బయట వైసీపీ మండల సీనియర్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వ్యవస్థలను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.చివరకు కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని కూడా వాడుకోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రపంచమంతా వెంకటేశ్వరస్వామిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారని,ఎంతో విశిష్టత ఉన్న తిరుమల లడ్డూపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు.లడ్డూను స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు వాడుకున్నారని ప్రజలకు తెలిసిపోయిందని, అందుకే తిరుమల పర్యటనకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెళ్తుంటే అడ్డంకులు సృష్టించారని తెలిపారు.ఇతర రాష్ట్రాలను నుంచి తీసుకొచ్చి మత కలహాలు సృష్టించాలనుకున్నారని ఆరోపించారు.ఇది ఎంతో బాధాకరం,అత్యంత హేయనీయమని అన్నారు. ఇందులో జనసేన,బీజేపీ భాగస్వాములు కావడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు ఘోర అపచారం చేసిన నేపథ్యంలో స్వామివారి ఆగ్రహం ప్రజలపై పడకుండా ఉండాలనే ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు.డిక్లరేషన్ పేరుతో కుట్రలు చేశారని మండిపడ్డారు. వైఎస్ జగన్ సీఎం కాకముందు, సీఎం అయ్యాక కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారని గుర్తు చేశారు. వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదాలు ఉండబట్టే తండ్రీ కొడుకులైన వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలకు బ్రహ్మోత్సవాల వేళ పట్టు వస్త్రాలు సమర్పించే భాగ్యం కలిగిందని అన్నారు.రాష్ట్రంలో 100 రోజుల పాలన పూర్తిగా వైఫల్యం చెందిందని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేకపోయారని విమర్శించారు. పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి తిరుమల శ్రీవారిని చంద్రబాబు వాడుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి,జడ్పిటిసి సిహెచ్ రామచంద్ర రెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్,మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి,వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, మాజీ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొండూరు కృష్ణారెడ్డి,దొడ్డిపల్లి ఆనంద్,దర్శన్ గౌడ్,సుబ్బారెడ్డి, రాధారెడ్డి,ఎంపిటిసి మస్తాన్,సిహెచ్ ప్రకాష్,సర్పంచ్ నారాయణమ్మ,సిహెచ్ మంజు,వైస్ సర్పంచి చంద్ర, కోఆప్షన్ సభ్యులు షంషీర్,తిప్ప రాజు,సీనియర్ నాయకులు రాజన్న, కృష్ణమూర్తి,ఎంపీటీసీ విశ్వనాథరెడ్డి, సర్పంచ్ ఆదినారాయణ,తిమ్మయ్య, మంజు,దిన్నిపల్లి వి వెంకటరమణ, వాటర్ సమీ,సర్దార్ భాష,ప్రభాకర,ఈశ్వర్ గౌడ్,అంబరీష్,నారాయణ స్వామి,శివ,కృష్ణప్ప,వెంకటరమణ, అయ్యప్ప,సోషల్ మీడియా కన్వీనర్ రమణ,ఇమ్రాన్, సుబ్రహ్మణ్యం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## ప్రైవేట్ వైద్యం చేస్తున్న ప్రభుత్వ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం, రాయచోటి, సెప్టెంబర్ 28: అన్నమయ్య జిల్లాలో ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కొంతమంది ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ ఆస్పత్రులు ఏర్పాటు చేసుకొని వైద్యం చేస్తున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధి గాళ్ళ శ్రీనివాసులు, టి ఎల్ వెంకటేష్ శుక్రవారం అన్నమయ్య జిల్లా వైద్య అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య సహాయ అధికారికి వినతి పత్రం అందజేశారు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ డాక్టర్లు పని గంటల సమయంలో ప్రభుత్వ వైద్యశాలలో ఉండకుండా సొంత క్లినిక్ లలో ఉండడం జరుగుతుందన్నారు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన రోగులను సైతం సొంత క్లినిక్ లకు సిఫారసు చేస్తుండడం వల్ల సామాన్య ప్రజానికం ఆర్థికంగా నష్టపోతున్నారు అదేవిధంగా మెడికల్ షాపులలో నిషేధిత మాత్రలు కూడా అమ్మడం జరుగుతుందని కనీస విద్యార్హత లేనివాళ్లు మెడికల్ షాపుల్లో పని చేయడమే గాక ప్రవేటు వైద్యశాలలో నర్సులు, డాక్టర్లు చేయవలసిన వైద్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు ఎంత రోగులు ఇక్కట్ల గురవుతున్నారు

## పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత : ప్రధానోపాధ్యాయులు హేమలత



రామసముద్రం. సెప్టెంబర్ 28 రాయల్ జర్నలిజం. మండల కేంద్రంలోని పరిషత్ ప్రాథమిక తూర్పు పాఠశాల రామసముద్రం నందు శనివారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు కే హేమలత ఆధ్వర్యంలో విద్యార్థులు అందరూ సీడ్ బాల్స్ ను తయారు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ సి హేమలత మరియు జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం చిట్టి బాబు పాల్గొన్నారు.బంక మట్టితో పిల్లలు ఉండలు చేసి దాని లోపల వేపా కానుగ చింత మరియు రకరకాల విత్తనాలను మట్టి ఉండలలో ఉంచి గుండ్రంగా విద్యార్థులచే చేయించి ఆ ఉండాలని ఆరబెట్టి పరిసర ప్రాంతాలలో గుట్టలలో చల్లడం ద్వారా వర్షం పడినప్పుడు విత్తనాలు భూమిలోకి వెళ్లి మొలకెత్తుతాయి దీని ద్వారా చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసవి క్లబ్ సభ్యులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొండలు, కుంటలు ధ్వంసం చేస్తున్న అక్రమదారులు



సిద్ధవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్28: పెద్దపల్లి గ్రామపంచాయతీ, పెద్దపల్లి రెవెన్యూ, మిట్టపల్లి గ్రామ కొండ ప్రాంతాలు కుంట ప్రాంతాలలో రాత్రి వేళల్లో జెసిబి యంత్రాలు పెట్టి కొండలు వాగులు ధ్వంసం చేస్తూ అక్రమంగా డబ్బులు సంపాదించడానికి మార్గాన్ని ఎంచుకొని రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా యదేచ్ఛగా గ్రావెల్ తరలిస్తున్నారని ఆ ప్రాంతవాసులు తెలియజేశారు సర్వేనెంబర్ 937,పరిసర ప్రాంతాల్లో అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు ప్రభుత్వ కొండ ఖనిజ సంపద లూటీ చేస్తూ వేల రూపాయలు సంపాదించడానికి మార్గాన్ని ఎంచుకొని వాగులు వంకలు కొండలు ధ్వంసం చేస్తున్నారు రాత్రి వేళలో నిద్ర లేకుండా పోతుందని ఆ ప్రాంత వాసులు మండిపడుతున్నారు. కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ మిట్టపల్లి ఫారెస్ట్ కొండ ప్రాంతాల్లో అక్రమంగా గ్రావిల్ తరలిస్తే శాఖ పరమైన చర్యతప్పవని ఆయన అక్రమ దారులకు హెచ్చరించారు రాత్రి వేళల్లో మా సిబ్బంది తనిఖీలు చేస్తున్నారని ఆ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి కొండ ఖనిజ సంపద ఫారెస్ట్ ఏరియా నుండి పోకుండా గట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు

## డిసెంబరులోగా హౌసింగ్ పక్కా గృహాలు నిర్మించుకోండి

### లబ్ధిదారులకు అవగాహన సదస్సు

సిద్ధవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్28: గత ప్రభుత్వంలో పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులు డిసెంబర్ నెలలోపల పూర్తిచేయాలని గృహాలు నిర్మించుకొని లబ్ధిదారులకు కడప జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ సచివాలయంలో శనివారం మండల స్పెషల్ ఆఫీసర్ జయసింహ అధ్యక్షతన మన ఇల్లు మన గౌరవం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో కడప జిల్లా కలెక్టర్ లో తోటి శివశంకర్ ఉత్తర్వుల మేరకు సమావేశం నిర్వహిస్తున్నామని గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న సిద్ధవటం వెలుగు పల్లి జంగాలపల్లి కమ్మ పాలెం గ్రామాల్లో గత ప్రభుత్వంలో మంజూరైన పక్కా గృహాలు నిర్మించుకొని లబ్ధిదారులు డిసెంబర్ లోపల ప్రతి ఒక్కరూ పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలియజేశారు పొదుపు సంఘాల్లో ఉన్న లబ్ధిదారులు గృహాలు కట్టుకోవడానికి



లోన్ తీసుకొని నిర్మించుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు హౌసింగ్ ఏఈ చెన్నయ్య ఉపాధి హామీ ఏపిఓ నరసింహులు పంచాయతీ సెక్రటరీలు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ భారతి డిజిటల్ అసిస్టెంట్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనసేన ఆలయ శుద్ధి



లక్కిరెడ్డి పల్లె రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 28 : తిరుమలలో లడ్డు అపవిత్రమైన కారణంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు పిలుపుమేరకు ఆలయ శుద్ధి కార్యక్రమం రాష్ట్ర మొత్తంలో ఏడు రోజులు పాటు జరపాలని జనసేన నిర్ణయించిన కారణంగా నిన్నటి రోజున నిమ్మనపల్లి పవన్ కుమార్ కుటమి నాయకులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు మిత్ర ధర్మం పాటిస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలుబిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని, నీటితో శుద్ధి చేసి పసుపు నీళ్లు చల్లి అలాగే స్వామివారి ప్రతిమ ముందు అందరూ మోకరిల్లి స్వామి జరిగినటువంటి తప్పుకు మమ్మల్ని అందరినీ మన్నించాలని రాష్ట్రమంతా ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆయన వేడుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్, రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి ఎస్ ఎం డి షఫీ నాయక్, టిడిపి ప్రచార కార్యదర్శియనమల విశ్వనాథ్, బిజెపి మండల నాయకుడు, కొండూరు వెంకటరామరాజు, ఆదిమూలం రెడ్డి శేఖర్, గంటా వెంకటకృష్ణ, కడియాల ప్రసాద్, గంగిశెట్టి, భాస్కర్, బాలకృష్ణ,కట్టమీద ఆంజనేయులు, పృద్వి, హేమంత్, రౌతు శంకర్ మరియు భక్తులు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర చేయడమే ప్రభుత్వ ధ్యేయం



రాయల్ జర్నలిజం,గాలివీడు, సెప్టెంబర్28:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ చేయడమే ధ్యేయంగా పని చేస్తోందని మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ పేర్కొన్నారు.శనివారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితి కార్యదర్శి మస్తాన్ బీ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర విజన్ 2047 పై గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో ప్రభుత్వం అమలు చేసిన చేయనున్న సూపర్ సిక్స్ పథకాలు తో పాటు పలు ప్రభుత్వ పథకాలు పై సమీక్షించారు.ప్రభుత్వం సాధారణ ఎన్నికల సందర్భంగా పేర్కొన్న పథకాలు పై ప్రజలకు వివరించి తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ నారాయణ, టిడిపి నాయకులు మాజీ వాటర్ షెడ్ ఛైర్మెన్ రెడ్డి ప్రసాద్ రెడ్డి , నాగేశ్వర రావు,ఫీల్డ్ అసిస్టెంట్ వీరాంజనేయులు, ఏ పి ఎం ఐ పి సైట్ ఇంజినీర్ శివశంకర్, వెలుగు యానిమేటర్ భారతి,వెల్ఫేర్ అసిస్టెంట్ ఖాదర్ బాషా తెలుగు యువత నాయకులు భాస్కర్ నాయుడు, బాలాజీ,ఆంజనేయులు,డంపింగ్ యార్డ్ సిబ్బంది సాంబ శివ, షౌ కత్ అలి రామంజినేయులు తదితరులు పాల్గొన్నారు.డంపింగ్ యార్డు ప్రారంభం: గత ఐదేళ్లలో పూర్తిగా ఆగిపోయిన చెత్త సంపద కేంద్రాన్ని శనివారం సర్పంచ్ నారాయణ , ఎంపీటీసీ చంద్ర ప్రకాష్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు తో కలిసి పంచాయితి కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రారంభించారు.

## మన ఇల్లు - మన గౌరవం..

- టిడిపి యువ నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి
- గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



రాయల్ జర్నలిజం సంబేపల్లి సెప్టెంబర్ 28:–ఈరోజు సంబేపల్లి మండల కేంద్రంలో తిరుమల రాయుడు గుట్ట కాలనీలో జరిగినటువంటి మన ఇల్లు – మన గౌరవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాయచోటి నియోజకవర్గం గౌరవ మంత్రివర్యులు శ్రీ మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేదల గృహ నిర్మాణం పథకం పై లబ్ధిదారుల అవగాహన కల్పించి నిర్మాణాలు చేపట్టే విధంగా గ్రామాల్లో సదస్సు నిర్వహించి అవగాహన పెంచాలని రాయచోటి మండల ప్రత్యేక అధికారి పిడి సాంబశివరావు ,గృహనిర్మాణ శాఖ సిబ్బందిని, అధికారుల్ని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు...

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# హిందూ ప్రముఖుల ముందు చంద్రబాబును నిలబెట్టిన జగన్

అమరావతి : ప్రపంచ ప్రఖ్యాతి చెందిన తిరుమల లడ్డూలో వినియోగించే నెయ్యిని జంతువుల కొవ్వు, చేప నూనెతో కల్తీ చేశారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం చేసిన ఆరోపణలను తిప్పికొట్టే ప్రయత్నాల్లో ఉంది వైఎస్ఆర్సీపీ. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొంటోన్నారు వైఎస్ఆర్సీపీ నాయకులు. తిరుమల, శ్రీవారి ప్రసాద పవిత్రతను దెబ్బతీసేలా చంద్రబాబు, పవన్ కల్యాణ్ వ్యవహరిస్తోన్నారని, వారు చేసిన పాపాల ప్రక్షాళన కోసం ఆలయాల్లో పూజలను నిర్వహించాలంటూ ఇదివరకే జగన్.. పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ఆయన స్వయంగా నేడు తిరుమలలో శ్రీవారిని దర్శించుకోవాల్సి ఉన్నప్పటికీ అది సాధ్యపడలేదు. తన పర్యటన సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు దాడులకు కుట్ర పన్నడం, ఆంక్షలను విధించడం, జగన్ పర్యటనలో పోలీసులు తమ పార్టీ నాయకులకు నోటీసులను జారీ చేయడం వంటి కారణాల వల్ల జగన్ తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారని వైఎస్ఆర్సీపీ చెబుతోంది. పర్యటన రద్దు తరువాత తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ విలేకరులతో మాట్లాడిన విషయం తెలిసిందే. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మన తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదం, శ్రీవారి ప్రతిష్ఠను దిగజార్చే విధంగా అబద్ధాలు చెప్పడం సరికాదంటూ జగన్ చెప్పారు. తిరుపతి లడ్డూ విషయంలో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలేననే విషయం ఒక్కొక్కటిగా రుజువు అవుతోందని, 100 రోజుల పాలన వైఫల్యాలను డైవర్ట్ చేయడానికే తిరుమల లడ్డూపై ఆరోపణలు చేశారని జగన్ విమర్శించారు. లడ్డూ విషయంలో కూడా అడ్డంగా దొరికిపోయే సరికి, దానిమీది నుంచి ప్రజల దృష్టిని మళ్లించడాకి కొత్తగా డిక్లరేషన్ అంశాన్ని చంద్రబాబు తెర మీదికి తీసుకొచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా తాను మాట్లాడిన కీలక అంశాలతో కూడిన 31 నిమిషాల వీడియోను జగన్ కొద్దిసేపటి కిందటే తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. దీన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, కాశీ విశ్వనాథ ఆలయం, షిర్డీ సాయిబాబా సంస్థాన్, అయోధ్య రామమందిరం, శృంగేరి మఠం, గోవర్ధన మఠం, జ్యోతిర్మఠం, కంచి మఠం, ద్వారకా ఆలయం, పండరీపురం దేవస్థానం, విరాట్ హిందూ సంఘం, బ్రహ్మకుమారీలు, చిన్మయా మిషన్ వంటి ధార్మిక సంస్థలకు ట్యాగ్ చేశారు. అలాగే- సద్గురు జగ్గీ వాసుదేవ్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సద్గురు శ్రీశ్రీ రవిశంకర్, బ్రహ్మకుమారి శివానీ, స్వామి అవధేశానంద, గౌర్ గోపాల్ దాస్, స్వామి ముకుందానంద, బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ జయ కిశోరి.. వంటి ఆధ్యాత్మిక వేత్తలకూ దాన్ని పంపించారు.

# ఏపీ పంట పండింది... నరేంద్రమోడీ కొత్త ప్రాజెక్టు?

అమరావతి : కేంద్రంలో, రాష్ట్రంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వాలే ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి త్వరత్వరగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పనులకు ఎటువంటి జాప్యం చేయకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తోంది. ఇలా ఎన్నో ప్రాజెక్టులు కార్యరూపం దాల్చుతున్న తరుణంలోనే మరో కొత్త ప్రాజెక్టు ఏపీకి రాబోతోంది. మచిలీపట్నం నుంచి రేపల్లెకు కొత్తగా రైల్వే లైను నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనికి సంబంధించి మచిలీపట్నం జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి రైల్వేమంత్రి అశ్వనీ వైష్ణవ్ ను కలిశారు. రైల్వే లైను ఏర్పాటు చేయడంవల్ల ఎటువంటి లాభాలు ఒనగూరుతాయి? ఏయే ప్రాంతాలకు ప్రయోజనం కలుగుతుంది? విజయవాడ రైల్వేస్టేషన్ పై ఒత్తిడి ఎలా తగ్గుతుంది? సరకు రవాణావల్ల ఎటువంటి లాభాలున్నాయి? మచిలీపట్నం నుంచి రొయ్యలు, చేపలు చెన్నైకి రవాణా చేయడానికి ఏవిధంగా మార్గం సుగమం అవుతుంది?... తదితర విషయాలను విడమరిచి చెప్పారు. ఒక ప్రాజెక్టు రిపోర్టుతో ఎంపీ మంత్రిని కలిశారు. మచిలీపట్నం నుంచి తెనాలి వెళ్లాలంటే గుడివాడ, విజయవాడ మీదగా 120 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. అలా కాకుండా ఈ ప్రాజెక్టు రావడంవల్ల కేవలం 45 కిలోమీటర్ల దూరంతోనే చేరుకోవచ్చున్నారు. తెనాలి చెన్నైవైపు, విజయవాడవైపు కీలక మార్గంలో ఉందనే విషయాన్ని చెప్పారు. రైల్వే లైను నిర్మాణ సాధ్యాసాధ్యాలను తెలుసుకొని అవసరమైన వనరులను సమకూరుస్తానని మంత్రి తర్వాత ఎంపీకి లేఖ రాశారు. దీన్నిబట్టి త్వరలోనే రైల్వేలైను పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని బాలశౌరి ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే గతంలో అధికారులు మచిలీపట్నం-ధర్మవరం రైలును రద్దు చేశారని, ఇది తిరుపతి మీదుగా ప్రయాణించేదని, దీన్ని పునరుద్ధరించాలని ఎంపీ కోరుతున్నారు. అయితే గతంలో కూడా ఇదే విషయాన్ని ఎంపీ కోరగా మచిలీపట్నం నుంచి తిరుపతి వరకు రైలును నడిపిస్తున్నారు. అలా కాకుండా ధర్మవరం వరకు నడిపించాలని ఎంపీ పట్టుబడుతున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం మచిలీపట్నం నుంచి నడుస్తున్న రైళ్లను వడ్లమన్నాడు, చిలకలపూడి స్టేషన్లలో నిలిపేలా అనుమతించాలని కూడా కోరుతున్నారు. కొత్త రైల్వే లైను వల్ల మచిలీపట్నం నుంచి విజయవాడకు 100 కిలోమీటర్లు తగ్గడంతోపాటు విజయవాడ జంక్షన్ పై ఒత్తిడి తగ్గుతుంది.

# ఆ నిర్ణయం తీసుకున్న టీటీడీ అధికారులు



అమరావతి : తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు 64,158 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 24,938 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.31 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లల్లో భక్తులు వేచివున్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 8 నుంచి 10 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు తిరుమలలో నవహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా జరుగనున్నాయి. అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభమౌతాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి. 4వ తేదీన సాయంత్రం 5:45 నుంచి 6 గంటల వరకు వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజారోహణం చేస్తారు శ్రీవారి అర్చకులు. రాత్రి 9 గంటలకు శ్రీమలయప్ప స్వామివారిని పెద శేష వాహనంపై ఊరేగిస్తారు. 5న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలకు వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీ అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. రోజూ లక్షమంది వరకు భక్తులు శ్రీవారిని దర్శించే అవకాశం ఉందని అంచనా వేస్తోన్నారు. బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 1వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆ రోజున ఆలయ శుద్ధి చేస్తారు అర్చకులు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి.. తదితర అన్ని వస్తువులను నీటితో శుభ్రం చేస్తారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేస్తారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేకపూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను శ్రీవారి దర్శనానికి అనుమతి ఇస్తారు. సంవత్సరంలో నాలుగుసార్లు అంటే- ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 1వ తేదీ నాడు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. ఈ 30వ తేదీన ఎటువంటి సిఫారసు లేఖలను కూడా స్వీకరించబోమని అన్నారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తమ షూటింగ్ స్పాట్ అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




రాయల్ జర్నలిజం రాయచోటి, సెప్టెంబర్ 27: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా షూటింగ్ స్పాట్ విభాగంలో ఉత్తమ పర్యాటక కేంద్ర అవార్డును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అవార్డును అందుకున్నారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలో పర్యాటక రంగానికి సంబంధించి వివిధ విభాగాలలో ఉత్తమ పర్యాటక ప్రదేశాలకు అవార్డులను ప్రకటించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా బి కొత్తకోట మండలం లోని హార్సిలీ హిల్స్, సినిమాల చిత్రీకరణకు అనువైన ప్రాంతంగా గుర్తింపు పొంది, ఉత్తమ పర్యాటక కేంద్ర అవార్డును సొంతం చేసుకుంది. అవార్డును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ. అవార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అన్నమయ్య జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని రానున్న రోజుల్లో ఈ రంగాన్ని మరింత ప్రోత్సహించి ఎక్కువమందికి ఉపాధి కలిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టు లక్కిరెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రం నందు పౌష్టికాహార మహోత్సవాలు నిర్వహించడమైనది



రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్28: పద్మావతి గారు మాట్లాడుతు గర్భవతులకు మరియు బాలింతలకు మరియు తల్లులకు పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు వివరించడం జరిగింది పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు, మరియు అన్నప్రాసన,మరియు వెల్ బేబీ షో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, ఆయా పాల్గొనడం జరిగినది

# స్మశాన వాటిక ఆక్రమణ



రాయల్ జర్నలిజం, గాలివీడు,సెప్టెంబర్ 28:-గాలివీడు మండలకేంద్రంలోని నాయునివారిపల్లె వద్ద స్మశానవాటిక ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని శనివారం గ్రామస్థులు డిప్యూటీ తాసీల్దార్ తిమ్మారెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 798 ప్రక్కన ఉన్న స్మశాన వాటిక,దేవాలయం భూమిని సదరు సర్వే నంబర్ గల యజమాని యంత్రాలతో చదును చేయించి ఆక్రమించుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు ఆక్రమణ స్థలాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు రవీంద్ర నాయుడు,రాంబాబు నాయుడు,ప్రతాప్ నాయుడు, శ్రీనువాసులు నాయుడు,నరేష్ నాయుడు,గణేష్ నాయుడు,ఈశ్వర్ నాయుడు,కిషోర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుడిని రాజకీయాల్లోకి లాగడం దుర్మార్గం- ఆకేపాటి అమర్నాథరెడ్డి

**మేము వెంకటేశ్వర స్వామి భక్తులమే 23 సార్లు తిరుమలకు పాదయాత్ర చేశాము డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారు**



రాయల్ జర్నలిజం( ఒంటిమిట్ట) సెప్టెంబర్ 28: భగవంతుని రాజకీయాల్లోకి లాగడం దుర్మార్గం అని రాజంపేట శాసనసభ సభ్యుడు అకెపాటి అమర్నాథరెడ్డి అన్నారు. కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలోని శ్రీ కోదండ రామస్వామిని శనివారం ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం రామా లయం వెలుపల విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేసి వంద రోజులు అయినప్పటికీ ఇంతవరకు వారు ఇచ్చినటువంటి ఏ హామీని నెరవేర్చలేకపోవడం బాధాకరమైన అంశం అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలంతో ప్రజల్లోకి వెళ్లిన కూటమి నేడు ఆ పథకాలను అమలుపరచ లేక ప్రజల దృష్టిని మరలచేందుకు డైవర్షన్ రాజకీయాలను చేస్తోందని ఆరో పించారు. చివరికి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో జంతు అవశేషాలు కలిశాయని చెప్పడం బాధాకరమైన అంశం అన్నారు. దీనితో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి అన్నారు. మేము కూడా వెంకటేశ్వర స్వామి భక్తుల మేనని, కాలినడకన ఇంతవరకు 23 సార్లు స్వామిని దర్శించుకు న్నామని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలు పలుమార్లు తిరుమల దర్శనానికి వెళ్లారని, అప్పుడు లేని డిక్లరేషన్ ఇప్పుడు ఎందుకని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి హెూదాలో జగన్మోహన్ రెడ్డి తిరుమల దర్శనానికి వస్తుంటే ఎక్కడికక్కడ ప్రజాప్రతినిధులను నిర్బంధించారని అన్నారు. ఆలయానికి విచ్చేసినటువంటి భక్తులను ప్రతి ఒక్కరిని మీది ఏ మతం అంటూ దైవ దర్శనానికి అడ్డంకి చెప్ప కూడదని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా పరిపాలనలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి గడువు ఇచ్చామని, ఇక ప్రజలతో కలిసి తెలుగుదేశం కూటమి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. అమర్నాథ్ రెడ్డి వెంట ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి, గురు మోహన్ రాజు, మల్ రెడ్డి, జాకీర్, కృష్ణారెడ్డి, రవి, భాస్కర్ రెడ్డి ఇతర వైకాపా కార్యకర్తలు ఉన్నారు.

# తిరుమల లడ్డుపై అసత్య ఆరోపణలు తగవు

- **స్వార్థ రాజకీయాల లబ్ధి కోసమే లడ్డుపై టిడిపి నాటకాలు-**
- **తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా మాట్లాడడం దారుణం**
- **వైయస్సార్సీపి నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ ప్రధాన కార్యదర్శి గుమ్మల్ల సాయి కుమార్ రెడ్డి**



చెన్నూరు , రాయల్ జర్నలిజం,సెప్టెంబర్ ,28, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కి ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డుపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమని వైయస్సార్సీపి నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ ప్రధాన కార్యదర్శి గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి ఆరోపించారు, వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పోచమ రెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ ప్రధాన కార్యదర్శి గుమ్మల సాయి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి (కోట్ల స్వామి దేవస్థానంలో) వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి 101 టెంకాయలు కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మల సాయికుమార్ రెడ్డి మాట్లాడుతూ, హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా శ్రీవారి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపినట్లు స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించడం బాధాకరమని అన్నారు. లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని తెలిసినప్పుడు దానిపై సిబిఐ ఎంక్వయిరీ వేసి నిజా నిజాలు నిర్ధారించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అలాకాకుండా నోటికి ఎలా వస్తే అలా మాట్లాడడం ముఖ్యమంత్రి స్థాయి నాయకునికి తగదని ఆయన మండిపడ్డారు. ఇదంతా కూడా రాజకీయ దురుద్దేశంతోనే మాట్లాడడం జరుగుతుందని ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వాటిని గాలికి వదిలేసి ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం ప్రభుత్వానికి తగదని ఆయనఅన్నారు. గతంలో ఎవరైతే హిందూ సనాతన ధర్మాన్ని అవహేళన చేసి, నేను బాప్తిస్వం తీసుకున్నాను, నేను అన్ని కులాలను అన్ని మతాలను గౌరవిస్తానని చెప్పినటువంటి వ్యక్తులు ఉన్నారో, నేడు వారు మాట్లాడుతున్న తీరు చూసి అసహ్యం వేస్తున్నదని వీరికన్నా ఊసరవెల్లె నయమని ఇలాంటి నాయకులు ఉండడం మన దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి విషయంలో ఎవరైతే అతిగా ప్రవర్తించారో, ఎవరైతే అసత్య ఆరోపణలు చేశారో వారందరి పైన కూడా ఆ దైవం కచ్చితంగా శిక్ష వేయక తప్పదని, దైవంతో ఆటలాడవద్దని ఆయన టిడిపి వారికి హితవు పలికారు. హిందూ సనాతన ధర్మం అంటే తమకందరికీ కూడా ఎంతో ఇష్టమని హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎవరు మాట్లాడిన అది తప్పేనని, అలాగని అన్ని మతాలను అవహేళన చేయడం సనాతన ధర్మం కాదని, హిందువు అనేవాడు ప్రతి కులాన్ని, ప్రతి మతాన్ని గౌరవిస్తాడే తప్ప ఎవరిని కించపరచరని అలాంటిది హిందూ ధర్మం పైన ఇలాంటి తప్పుడు సందేశాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం బాధాకరమని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరుమలకు పాదయాత్రగా వెళ్లేందుకు కూడా నిరాకరించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ ఆర్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు గుమ్మల్ల శివారెడ్డి( లారీ శివ) మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఓబుల్ రెడ్డి( చిన్న బాబు) శ్రీకాంత్ రెడ్డి, టిఎన్ చంద్రారెడ్డి, కల్లూరు శ్రీనివాసులు రెడ్డి, వార్డు మెంబర్, టిఎన్ మహేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# జగన్ కొత్త టీం రెడీ అయ్యింది... లిస్టులో ఉంది వీళ్లే...!

అమరావతి : పార్టీ ఘోరంగా ఓడిపోయిన తర్వాత వైసీపీ అధినేత జగన్ చిన్నచిన్నగా మరమ్మతులు చేసుకుంటూ వస్తున్నారు. జగన్ ఊహించని విధంగా తాను వరుసగా రెండోసారి అధికారంలోకి వస్తాను అని ధీమా గా ఉన్నారు.కానీ ఎవ్వరూ ఊహించని విధంగా 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం కావాల్సిన పరిస్థితి. ఇప్పుడు రియలైజ్ అయిన జగన్ పార్టీ కి మరమ్మతులు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీమంత్రులు పార్టీ కోసం నమ్ముకుని ఉన్నకీలక నేతలకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న మూడు జిల్లాలకు కీలక నేతలను పిలిచి మరియు బాధ్యతలు అప్పగించారు. విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడుగా మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ కి పగ్గాలు అందించారు. ఆయనకు ఇది పాత అనుభవమే.గతంలో వైసిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అమర్నాథ్ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడుగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. అందుకే తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినా కూడా జగన్ మంత్రి పదవి కూడా ఇచ్చారు. అనకాపల్లి జిల్లాకు మరో మాజీ మంత్రి .. ఈ ఎన్నికల్లో అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన మాడుగుల మాజీ ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడుకు పగ్గాలు అప్పగించారు. ఆయన మరో ప్రధాన వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం విశేషం.ఇక అరకు జిల్లా పార్టీ బాధ్యతలు పాడేరు ఎమ్మెల్యే మత్సరాశ విశ్వేశ్వర రాజుకు అప్పగించారు. ఆయన ఎమ్మెల్యే గా కూడా ఉండడంతో పార్టీని మన్యం .. ఏజెన్సీ ప్రాంతంలో సమర్ధ వంతంగా నడప గలరన్న విశ్వాశంతోనే జగన్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు. జగన్ ఏదైనా పార్టీని నమ్ముకుని.. తనపై నమ్మకం పెట్టుకున్న వారికి మంచి పదవులు ఇచ్చారనే చెప్పాలి.

# డబ్బులు డ్రా చేయడానికి అత్త మృతదేహంతో బ్యాంక్‌కు చేరుకున్న అల్లుడు.. ఎలా పట్టుబడ్డాడంటే..?



అమరావతి :మనిషికి రోజురోజుకీ డబ్బు పిచ్చి పెరిగిపోతుంది. ఎంతగా అంటే చచ్చిన వ్యక్తులను కూడా డబ్బు సంపాదనకు ఓ వస్తువుగా వినియోగించుకునేటంతగా.. మానవ బంధాలు అన్నీ ఆర్థిక బంధాలే అనేటంతగా..ఇందుకు సాక్ష్యంగా తాజాగా ఓ సంఘటన నిలుస్తుంది. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలో ఓ ఆశ్చర్యకరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇక్కడ ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. వృద్ధురాలి అల్లుడు.. ఆమె మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లకుండా వృద్ధురాలు డిపాజిట్ చేసిన డబ్బును విత్‌డ్రా చేసుకునేందుకు కారులో నేరుగా బ్యాంకు వద్దకు తీసుకునివెళ్లాడు. డబ్బులు డ్రా చేసే ఫారాన్ని బ్యాంక్ సిబ్బందికి సమర్పించాడు. అనంతరం వృద్ధురాలు అల్లుడు తన అత్తగారికి అనారోగ్యంగా ఉందని బ్యాంక్ మేనేజర్‌కు సమాచారం ఇచ్చాడు. బ్యాంకు మేనేజర్ వెరిఫికేషన్ కోసం మహిళను సంప్రదించగా.. ఆమె శరీరంలో ఎలాంటి కదలిక కనిపించలేదు. దీంతో బ్యాంకు మేనేజర్ డబ్బులు డ్రా చేసుకునేందుకు నిరాకరించాడు.మానవత్వం, సంబంధాలు ఏ రేంజ్ లో విచ్ఛిన్నం అవుతున్నాయో తెలుపుతున్న ఈ ఉదంతం తడియావాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ సమాచారం ఇస్తూ.. వెరిఫికేషన్ కోసం వృద్ధురాలి చూడాడానికి కారు దగ్గరకు రమ్మనమని అల్లుడు కోరడంతో తాను కారు వద్దకు వెళ్ళినట్లు చెప్పాడు. అయితే తాను ఆ మహిళతో మాట్లాడుతున్నప్పుడు శరీరంలో ఎలాంటి కదలిక లేదని.. దీంతో ఆ వృద్ధురాలి పల్స్‌ను పరిశీలించినట్లు చెప్పారు. అప్పుడు శరీరంలో ప్రాణం లేదని అర్థం అయి.. డబ్బులు విత్ డ్రా చెయ్యడానికి అంగీకరించలేదని చెప్పాడు.


**బ్యాంక్ లో రచ్చ చేసిన మృతురాలు సభ్యులు**

డబ్బులు చెల్లింపు ఆగిపోవడంతో చనిపోయిన వృద్ధురాలి అల్లుడు సహా కుటుంబ సభ్యులు మృతదేహాన్ని బ్యాంకులో ఉంచి రచ్చ చెయ్యడం మొదలు పెట్టారు. అనంతరం ఈ ఘటనపై స్థానిక పోలీసులకు సమాచారం అందించారు బ్యాంక్ సిబ్బంది. స్థానిక ప్రజలు, బ్యాంకు ఉద్యోగులు ఇచ్చిన సమాచారం ప్రకారం తడియా వాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాముపూర్ సఖిన్‌లో నివసిస్తున్న 60 ఏళ్ల రమా శ్రీ చాలా కాలంగా అనారోగ్యంతో ఉందని ASP మార్తాండ్ సింగ్ తెలిపారు. ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అక్కడ వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడ కపోవడంతో వైద్యులు మరో ఆస్పత్రికి తీసుకెళ్ళమని చెప్పారు. అలా మరో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో రమ శ్రీ మృతి చెందింది.

**బ్యాంకు ఖాతాలో 49 వేల రూపాయలు**

రమ శ్రీ బ్యాంకు ఖాతా పీఎన్‌బీ బ్రాంచ్‌లో ఉందని.. అందులో రూ.49,000 డబ్బులు ఉన్నాయని ఏఎస్పీ మార్తాండ్ సింగ్ తెలిపారు. డబ్బులు తీసుకునేందుకు మృతురాలి అల్లుడు మృతదేహంతో నాటకం మొదలు పెట్టాడు. ఆమె బతికి ఉన్నట్టుండి కారులో కూర్చోబెట్టాడు. ఆ తర్వాత డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు బ్యాంకుకు చేరుకున్నాడు. అయితే బ్యాంకు మేనేజర్ తెలివిగా వ్యవహరించడంతో అల్లుడి ప్లాన్ సక్సెస్ కాలేదు. ఆందోళన అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు తరలించారు. మొత్తం వ్యవహారంపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# సుజ్లాన్ ఎనర్జీ షేర్ల కొత్త టార్గెట్ ధర ఇదే.. ఈ ఛాన్స్ మిస్ కాకండి




న్యూఢిల్లీ: స్టాక్ మార్కెట్ లో రెన్యువబుల్ ఎనర్జీ రంగానికి చెందిన సుజ్లాన్ కంపెనీ ఎనర్జీ షేర్లు పరుగులు పెడుతున్నాయి. ప్రస్తుతం 52 వారాల గరిష్ట స్థాయిలో ట్రేడ్ అవుతున్న సుజ్లాన్ ఎనర్జీ షేర్లు.బిఎస్ఇలో క్రితం రోజు రూ.81.20 వద్ద ముగిశాయి. చాలా కాలంగా ర్యాలీ కొనసాగిస్తున్న ఈ షేర్లు రానున్న రోజుల్లో సరికొత్త గరిష్టాలను తాకే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు.బలమైన ఆర్డర్ బుక్, మెరుగైన బ్యాలెన్స్ షీట్ ఉన్న ఈ కంపెనీ షార్ట్ టర్మ్ టార్గెట్ ధర రూ. 88 అని. మీడియం టర్మ్ టార్గెట్ ధర రూ. 144 అని పలు బ్రోకరీజీ సంస్థలు పేర్కొంటున్నాయి. సుజ్లాన్ ఎనర్జీ స్టాక్ గత రెండేళ్లలో చూస్తే 827 శాతం లాభపడింది. ప్రస్తుతం 100 రోజులు, 150 రోజులు, 200 రోజుల సగటు మూమెంట్ కంటే ఎక్కువగా ట్రేడవుతున్నాయి. ఇది ఈ స్టాక్ బుల్లిష్ జోన్‌లో ఉందని సూచిస్తుంది. NTPC Ltd యొక్క అనుబంధ సంస్థ అయిన NTPC గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ నుండి భారతదేశపు అతిపెద్ద విండ్ ఎనర్జీ ఆర్డర్‌ను కంపెనీ గెలుచుకున్న తర్వాత, మోర్గాన్ స్టాన్లీ తన 'ఓవర్ వెయిట్' రేటింగ్‌ను పునరుద్ఘాటించినప్పటి నుండి సుజ్లాన్ ఎనర్జీ షేర్లు అప్‌ట్రెండ్‌లో ఉన్నాయి. అయితే తాజా ఈ రేటింగ్ ని 'ఓవర్ వెయిట్' నుండి ఈక్వల్ వెయిట్‌కి మార్చేసింది మోర్గాన్ స్టాన్లీ.గత 12 నెలల్లో చూస్తే ఈ షేర్ దాదాపు 255 శాతం పెరిగింది. అంటే పెట్టుబడిదారుల మూలధనం మూడు రెట్లు ఎక్కువ అయ్యిందన్నమాట. ఈ కాలంలో నిఫ్టీ 28 శాతం పెరిగింది. గతేడాది ఇదే సమయానికి 24 రూపాయల వద్ద ట్రేడ్ అయిన సుజ్లాన్ ఎనర్జీ షేర్లు.. ప్రస్తుతం 80 రూపాయలు దాటి ట్రేడ్ అవుతున్నాయి.

# సూసైడ్ నోట్ రాసి కానిస్టేబుల్ ఆత్మహత్య.. ఏసీపీ రాజు ఏమన్నారంటే..



అమరావతి : ఏఆర్ కానిస్టేబుల్ తన గన్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో సంచలనంగా మారింది. ఈరోజు తెల్లవారుజామున ఏ ఆర్ కానిస్టేబుల్ దూసరి బాలకృష్ణ గౌడ్ తన తన్ తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.తెల్లవారుజామున బాత్రూం లోకి వెళ్లి తనవద్ద వున్న గన్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ నోట్ రాసి కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతి చెందినప్పుడు మృతులతోపాటు సహ ఉద్యోగులు ముగ్గురు ఉన్నట్లు సమాచారం. మృతుడు స్వగ్రామం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల మండల కేంద్రంగా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని ఆదిభట్ల పోలీసులు, నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

**సూసైడ్ నోట్ పై ఏసీపీ రాజు క్లారిటీ..**

కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకునే ముందు సూసైడ్ నోట్ రాసినట్లు వచ్చిన వార్తలపై ఏసీపీ కేపీవీ రాజు స్పందించారు. కానిస్టేబుల్ బాలకృష్ణ సూసైడ్ నోట్ రాసింది నిజమే అని. అది మేము కూడా పరిశీలించామన్నారు. సూసైడ్ నోట్ లో ఎవరిమీద ఆరోపణలు, అనుమానాలు లేవని ఏసీపీ క్లిరిటీ ఇచ్చారు. తన చావుకు ఎవరితో సంబంధం లేదన్నట్లు నోట్ వుందని తెలిపారు. ఈ రోజు తెల్లవారు జామున 3.30 గంటలకు కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నట్లు కలెక్టరేట్ నుంచి సమాచారం వచ్చిందని ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు. దూసరి బాలకృష్ణ అనే కానిస్టేబుల్ రంగారెడ్డి కలెక్టరేట్ గాడ్ గా విధులు నిర్వహిస్తున్నాడని వివరించారు. బాత్రూమ్ కి వెళ్లి తన తుపాకీతో తనే కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందినవెంటనే ఘటన వద్దకు చేరుకుని క్లూస్ టీమ్‌కు పిలిపించామన్నారు. అన్ని సాక్ష్యాధారాలు కూడా సేకరించామన్నారు. కానిస్టేబుల్ ఆత్మహత్యపై కుటుంబ సభ్యులకు తెలిపామన్నారు. కానిస్టేబుల్ తండ్రి దూసరి సత్తయ్య వద్ద సమాచారం సేకరించామన్నారు. కానిస్టేబుల్ బాలకృష్ణకు ఒక అక్క, ఒక చెల్లెలు ఉన్నారని తెలిపారు. వారిద్దరికి కూడా వివాహం అయ్యిందని, అందలో ఒకరు కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఇంటి నుంచి విధులకు వచ్చినప్పుడు కూడా కానిస్టేబుల్ బాలకృష్ణ ఎలాంటి ఇబ్బందులు లేవని తండ్రి తెలిపినట్లు వివరించారు. పోలీసుల విచారణలో బాలకృష్ణ గతంలో కూడా ఆత్మహత్యకు పాల్పడినట్లు తేలిందని తెలిపారు. దీనిపై బాలికృష్ణ ఉంటున్న గ్రామంలో అందరూ ఈ విషయం అడగటంతో మానసికంగా కుంగిపోయేవాడని విచారణలో తేలిందని తెలిపారు. ఈ కారణాలతో మానసికంగా కుంగిపోయాని బాలకృష్ణ ఆత్మహత్య చేసుకున్నట్లు తేలిందని వివరించారు.

# జగన్.. అబ్దుల్ కలాం కంటే తోపా? డిక్లరేషన్ పై బండి సంజయ్ హాట్ కామెంట్స్..!




అమరావతి : జగన్.. అబ్దుల్ కలాం కంటే తోపా? అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ తీరు హిందుత్వంపై దాడి డిక్లరేషన్ ఇస్తే తప్పేంది?అంటూ నిలదీశారు. అన్యమతస్తులు హిందూ ఆలయాల్లోకి ప్రవేశిస్తే డిక్లరేషన్ ఇచ్చిన ఉదంతాలెన్నో ఉన్నాయని దళితులు అసలైన హిందూ ధర్మ రక్షకులు అని చెప్పారు. దళితులను క్రిస్టియన్లు గా మార్చే కుట్ర సాగుతోందని.. బీఫ్ తినేటోళ్లను, నక్సలైట్ల భావజాలమున్న వాళ్లను విద్యా కమిషన్ లో చోటు కల్పిస్తారా? అంటూ నిలదీశారు.మమ్మీ అంటే దెయ్యం డాడీ అంటే గాడిద.. మమ్మీ, డాడీ కల్చర్ మనకొద్దు అమ్మానాన్నే ముద్దన్నారు బండి సంజయ్. ర్యాంకుల కోసం బట్టీ చదువులకే%ొ% ఉగ్రవాద బీజం వేస్తున్న మదర్సాలకు సాయం చేయడమేంది? అని నిలదీశారు. విజానంతోపాటు దేశభక్తి, క్రమశిక్షణ నేర్పే శిశు మందిర్‌లను విస్మరిస్తారా? అని ఆగ్రహించారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.

# 'డబ్బున్న వాళ్లంటే మన దేశంలో ద్వేషమెందుకు?'.. నితిన్ కామత్ సమాధానం ఇదే!



న్యూఢిల్లీ : కొన్నాళ్ల క్రితం వచ్చిన ఓ తెలుగు చిత్రంలో హీరోయిన్‌కి డబ్బున్నవాళ్లంటే విపరీతమైన ద్వేషం. ఆ విషయం తెలుసుకున్న బాగా సంపాదనపరుడైన హీరో..ఆమె కోసం మధ్యతరగతికి చెందిన వ్యక్తిగా నటిస్తాడు. ఇంటిల్లిపాదినీ అలానే నటించేలా చేస్తాడు. భారతీయ సమాజంలో చాలామందిలో వేళ్లూనుకున్న సగటు అభిప్రాయాన్నే అల్లరి నరేశ్ హీరోగా వచ్చిన ఆ చిత్రంలో చూపించారు దర్శకుడు. ఇంతకీ ఈ పరిస్థితికి కారణమేంటన్న ప్రశ్న జెరోధా సీఈఓ నితిన్ కామత్‌కూ ఎదురైంది. దీనికి ఆయన ఆసక్తికరంగా సమాధానం ఇచ్చారు.బెంగళూరులో జరిగిన ఓ ఈవెంట్‌లో నితిన్ కామత్‌కు ఈ ప్రశ్న ఎదురైంది. సంపన్నుల విషయంలో అమెరికా, భారతపౌరులు వ్యవహరించే తీరుపై యువర్ స్టోరీ వ్యవస్థాపకురాలు శ్రద్ధాశర్మ ఈ ప్రశ్న అడిగారు. "అమెరికాలో ఎవరైనా బాగా సంపాదిస్తే.. వారి ఫొటోలు అక్కడి కవర్ పేజీల్లో వస్తాయి. వారు కార్లు కొనుక్కుంటారు. ఇదంతా అక్కడ సర్వసాధారణంగా జరిగిపోతుంది. మన దేశంలో మాత్రం అలా ఎవరైనా ఎదిగితే.. వారేదో తప్పు చేసి సంపాదించారన్న భావన నెలకొంటుంది. వారిపై చాలామందిలో ద్వేషం ఉంటుంది. ఈ పరిస్థితికి కారణం ఏంటి?" అని నితిన్ కామత్‌ను ప్రశ్నించారు. బిలియనీర్లలో ఒకరైన నితిన్ కామత్ కూడా ఆమె అభిప్రాయంతో ఏకీభవించారు. దేశంలో ఉన్న సంపదలో అసమానతలే దీనికి కారణమని పేర్కొన్నారు. మన సమాజంలో ఉన్న సోషలిస్టు ఆలోచనా దృక్పథమే కారణమని చెప్పారు. "అమెరికా పూర్తి పెట్టుబడిదారీ సమాజం. మనం పెట్టుబడిదారుల సమాజంగా నటిస్తున్న సోషలిస్టులం. మన గుండెల నిండా సోషలిజం నిండి ఉంటుంది. అందుకే ఈ పరిస్థితి" అని సమాధానం ఇచ్చారు. మరి ఈ పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉందా? అని ప్రశ్నించగా.. సంపద విషయంలో అసమానతలు కొనసాగేంతవరకు పరిస్థితులు మారుతాయని తాను అనుకోవడం లేదని నితిన్ కామత్ బదులిచ్చారు.

# యాక్సెంచర్‌లో జోరుగా నియామకాలు




న్యూఢిల్లీ: ఐటీ, కన్సల్టింగ్ సేవల దిగ్గజం యాక్సెంచర్ భారత్‌లో గణనీయంగా నియామకాలు చేపట్టనుంది. ప్రధానంగా ఫ్రెషర్స్‌ను తీసుకోవడంపై మరింతగా దృష్టి పెడుతోంది.కంపెనీ సీఈవో జూలీ స్వీట్ ఈ విషయాలు వెల్లడించారు.జెనరేటివ్ఏఐ (జెన్ఏ) మీద ఫోకస్‌తో తమ సర్వీసులను ఎప్పటికప్పుడు సరికొత్తగా తీర్చిదిద్దుకుంటున్నట్లు ఇన్వెస్టర్లతో సమావేశంలో ఆమె వివరించారు. 2024 ఆర్థిక సంవత్సరంలో తమ వ్యాపార వృద్ధికి ఇదే దోహదపడిందని పేర్కొన్నారు. జెన్ఏఐ సాంకేతికతను ఉపయోగించడంలో సిబ్బందికి విస్తృతంగా శిక్షణనిస్తున్నట్లు జూలీ చెప్పారు.ఐర్లాండ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న యాక్సెంచర్‌కి భారత్‌లో 3,00,000కు పైగా సిబ్బంది ఉన్నారు. అంతర్జాతీయంగా 7,74,000 మంది పైచిలుకు ఉద్యోగులు ఉన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ 64.90 బిలియన్ డాలర్ల ఆదాయం నమోదు చేసింది. యాక్సెంచర్ సెప్టెంబర్–ఆగస్టు వ్యవధిని ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తుంది.

# కూరగాయల వ్యాపారి కొడుకు.. ఇజ్రాయెల్‌కు బద్ధ శత్రువు: ఎవరీ నస్రల్లా..?



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఇజ్రాయెల్–గాజాల మధ్య మొదలైన యుద్ధం ఇప్పుడు లెబనాన్‌కు పాకింది. పాలస్తీనా అనుకూల హెజ్‌బొల్లా ను సమూలంగా తుడిచిపెట్టేయడమే లక్ష్యంగా ఐడీఎఫ్ భీకర దాడులు సాగిస్తోంది.ఆ ముఠా అధినేత హసన్ నస్రల్లా (%ఖుంయిఖఅ చీఖుంతీఖుశ్రీశ్రీఖష్ట%)ను లక్ష్యంగా చేసుకొని హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంలో బాంబులు కుమ్మరించింది. ఈ దాడుల్లో అతడు బతికున్నాడో, లేదో అన్నదానిపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. ఇంతకీ ఎవరీ నస్రల్లా..?

**16 ఏళ్ల వయసులో ఉద్యమంలో చేరి..**

బీరుట్ శివారులోని బుర్జ్ హమ్మూద్ అనే ప్రాంతంలో 1960లో నస్రల్లా జన్మించాడు. అతడి తండ్రి ఓ చిరు కూరగాయల వ్యాపారి. షియా కుటుంబంలో తొమ్మిది మంది తోబుట్టువుల్లో ఒకడైన నస్రల్లా.. చిన్నప్పుడే మత విద్యను అభ్యసించాడు. 16 ఏళ్ల వయసులోనే షియా పొలిటికల్, పారామిలిటరీ గ్రూప్ అయిన అమల్ ఉద్యమంలో చేరాడు. అప్పుడే అబ్బాస్ అల్ ముసావి దృష్టిలోపడ్డాడు.పాలస్తీనియన్ లిబరేషన్ ఆర్గనైజేషన్ (పీఎల్‌వో) నిర్మూలనే లక్ష్యంగా 1980లో లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసింది. రాజధాని బీరుట్ నుంచి పీఎల్‌వోను తరిమికొట్టి విజయం సాధించింది. అయితే, ఎలాగైనా కక్ష తీర్చుకోవాలని ప్రయత్నించిన పీఎల్ఓలోని కొందరు 1982లో ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ప్రధాన కార్యాలయం షిన్ బెట్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో దాదాపు 91 మంది ఇజ్రాయెల్ అధికారులు ప్రాణాలు కోల్పోయారు. దీనికి తామే కారణమని షియా ఇస్లామిస్టులు ప్రకటించుకున్నారు. ఆ తర్వాత వారంతా కలిసి హెజ్‌బొల్లాగా ఏర్పాటయ్యారు. దీనికి ఇరాన్ సంపూర్ణ మద్దతిచ్చింది. ఈ సంస్థ ఏర్పాటులో ముసావితో కలిసి నస్రల్లా కీలకపాత్ర పోషించాడు.

**లెబనాన్ ప్రభుత్వంలో భాగస్వామిగా**

1992లో అప్పటి హెజ్‌బొల్లా అధినేత అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు హతమార్చాయి. దీంతో సంస్థ పగ్గాలను నస్రల్లా అందుకున్నాడు. అప్పటికి అతడి వయసు 32 ఏళ్లే. అతడి నాయకత్వంలో హెజ్‌బొల్లా ఇంతలా బలపడి ఉంటుందని బహుశా అప్పుడు ఇజ్రాయెల్ మిలిటరీ దళాలు ఊహించకపోవచ్చు. పశ్చిమాసియాలో సంస్థను బలోపేతం చేయడంతో పాటు లెబనాన్ ప్రభుత్వంలోనూ భాగస్వామిగా మార్చాడు. హెజ్‌బొల్లా ప్రభావాన్ని దేశ సరిహద్దులు దాటి విస్తరించగలిగాడు. 2011లో సిరియా అంతర్యుద్ధంలోనూ పాల్గొంది.

**ఇజ్రాయెల్‌తో నాటి యుద్ధాల తర్వాత**

దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఇజ్రాయెల్‌తో హెజ్‌బొల్లా చేసిన భీకర పోరాటాల తర్వాత నస్రల్లా పేరు అరబ్ దేశాల్లో మార్మోగింది. 18 ఏళ్ల పాటు దక్షిణ లెబనాన్‌ను ఆక్రమించుకున్న ఇజ్రాయెల్ దళాలు 2000లో జరిగిన యుద్ధం తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయాయి. నాటి పోరులో నస్రల్లా నేతృత్వంలో హెజ్‌బొల్లా కీలక పాత్ర పోషించింది. ఆ పరిణామాల తర్వాత లెబనాన్‌లో నస్రల్లా పేరు విస్తరించింది. ఆ తర్వాత 2006లో లెబనాన్‌లో 34 రోజుల పాటు జరిగిన యుద్ధంలో ఇజ్రాయెల్‌ను ఓడించడంలో అతడు కీలక ప్రాత పోషించాడు. అప్పటి నుంచే ఇజ్రాయెల్‌కు బద్ధ శత్రువుగా మారాడు.గతేడాది అక్టోబరులో ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో ఐడీఎఫ్ ప్రతీకార యుద్ధం మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. దాదాపు ఏడాది కాలంగా గాజాలో భీకర దాడులు సాగించింది. వీటిని హెజ్‌బొల్లా తరచూ వ్యతిరేకించడమే గాక.. ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడులకు సైతం దిగింది. గాజాలో కాల్పుల విరమణ జరిగే దాక.. ఇజ్రాయెల్‌పై తమ దాడులు ఆగవని ఇటీవల నస్రల్లా ప్రకటన చేశాడు.

**ఎప్పుడూ బంకర్లలోనే..**

నస్రల్లాను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ అనేకసార్లు ప్రయత్నించింది. ఈ హత్యాయత్నాల నుంచి తప్పించుకునేందుకు అతడు ఎప్పుడూ బంకర్లోనే ఉంటాడని సమాచారం. గతంలో ఇజ్రాయెల్ కూడా ఓ సందర్భంలో దీని గురించి ప్రస్తావించింది. బంకర్ల నుంచి వచ్చే బెదిరింపులకు తాము భయపడం అంటూ నెతన్యాహు విమర్శించాడు. దీనిపై 2014లో నస్రల్లా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడాడు. తాను బంకర్లలో ఉండనని, స్వేచ్ఛగానే తిరుగుతానని చెప్పాడు. కానీ, ఇప్పటికీ అతడి స్థిర నివాసం ఎక్కడదన్నది ఎవరికీ స్పష్టంగా తెలియదు.

**నాడు కుమారుడు.. నేడు కుమార్తెను కోల్పోయి..**

1997లో ఇజ్రాయెల్ సైనికులతో జరిపిన పోరాటంలో నస్రల్లా పెద్ద కుమారుడు హదీ ప్రాణాలు కోల్పోయాడు.

# నస్రల్లా లక్ష్యంగా భీకర దాడి

బీరుట్: లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ శుక్రవారం కనీవినీ ఎరుగని స్థాయిలో విరుచుకుపడింది. బాంబుల వర్షం కురిపించింది. హెజ్‌బొల్లా అధిపతి హసన్ నస్రల్లా లక్ష్యంగా ఈ దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో ఆయన మరణించారా? లేదా సురక్షితమా? అనే దానిపై స్పష్టత లేదు. నస్రల్లా సురక్షితంగా ఉన్నారని హెజ్‌బొల్లా వర్గాలు చెబుతున్నా.. ఇజ్రాయెల్ మాత్రం ఇంకా ధ్రువీకరించుకోవాల్సి ఉందని అంటోంది. నస్రల్లా గురించిన సమాచారాన్ని సేకరిస్తున్నామని ఇరాన్ తెలిపింది. దక్షిణ లెబనాన్‌లోని దాహియాలోని నివాసగృహాల కింద భూగర్భంలో ఉన్న హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై విధ్వంసకర బాంబులను ఇజ్రాయెల్ ప్రయోగించింది. దీంతో దాహియాతో పాటు, బీరుట్‌లోని చాలా ప్రాంతాలు దద్దరిల్లాయి. భవనాలకు భవనాలు నేలమట్టమయ్యాయి. దాదాపు 8 భవంతులు సమూలంగా ధ్వంసమయ్యాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దాహియా హెజ్‌బొల్లాకు బాగా పట్టున్న ప్రాంతం. అందుకే గత వారం రోజులుగా ఈ ప్రాంతాన్నే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పదే పదే దాడులు నిర్వహిస్తోంది. దాదాపు 18 మంది హెజ్‌బొల్లా అగ్రశ్రేణి కమాండర్లను ఐడీఎఫ్ మట్టుబెట్టింది కూడా ఈ దాహియాలోనే. ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ 79వ సదస్సులో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రసంగం ముగిసిన కొన్ని నిమిషాలకే ఈ భీకర దాడికి ఐడీఎఫ్ దిగడం గమనార్హం. న్యూయార్క్‌లోని తన హోటల్ గది నుంచే ఈ వైమానిక దాడికి నెతన్యాహు ఆదేశాలు జారీ చేశారని తెలుస్తోంది. ఐరాసలో ప్రసంగం ముగిసిన వెంటనే ఆయన అమెరికా పర్యటనను అర్ధంతరంగా ముగించుకుని ఇజ్రాయెల్ పయనమయ్యారు.

**హమాస్ లొంగితేనే యుద్ధాన్ని ఆపుతాం**

ఐక్యరాజ్యసమితి సదస్సులో హెజ్‌బొల్లాపై నెతన్యాహు నిప్పులు చెరిగారు. ఆ మిలిటెంట్ సంస్థను చావుదెబ్బ తీస్తామని హెచ్చరించారు. లెబనాన్ నుంచి రోజువారీ రాకెట్ల దాడులను సహించేది లేదని అన్నారు. హమాస్ లొంగిపోయి.. ఆయుధాలు వీడి.. బందీలను విడిచిపెడితేనే గాజా యుద్ధం ఆగుతుందని నెతన్యాహు స్పష్టం చేశారు. అప్పటివరకు దాడులు ఆపే ప్రసక్తే లేదని అన్నారు. "90 శాతం హమాస్ రాకెట్లను నాశనం చేశాం. వారి సగం బలగాలను అంతం చేయడమో, బంధించడమో చేశాం. వారు లొంగకపోతే పూర్తి విజయం సాధించే వరకు పోరాడతాం. మా పౌరులను సురక్షితంగా వారి నివాసాలకు తిరిగి వచ్చేలా చూసే హక్కు మాకుంది. అదే పని మేం చేస్తున్నాం. మా లక్ష్యాలను చేరేవరకు హెజ్‌బొల్లాపై పోరాటం కొనసాగిస్తాం. ఏడాది కాలంగా ఈ పరిస్థితులను సహిస్తూనే వస్తున్నాం" అని ఐరాస వేదికగా బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. తాను ఈ సదస్సుకు రాకూడదని నిర్ణయించుకున్నానని.. కానీ ఈ వేదికపై నిలబడి చాలామంది నాయకులు అబద్ధాలు చెబుతున్నారని.. వాటిని తిప్పికొట్టడానికే వచ్చానని చెప్పారు.

**ఇరానే మూలకారణం**


తన ప్రసంగంలో ఇరాన్‌పై నెతన్యాహు విరుచుకుపడ్డారు. "మీరు దాడి చేస్తే.. మేమూ దాడి చేస్తాం" అంటూ ఆ దేశాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఇరాన్‌లోని ఏ ప్రాంతాన్నైనా లక్ష్యంగా చేసుకోగల సామర్థ్యం తమకుందన్నారు. ఆ దేశం అణ్వస్త్రాన్ని సముపార్జించుకోకుండా అడ్డుకుని తీరుతామని హూంకరించారు.

పశ్చిమాసియాలోని సమస్యలన్నింటికి ఇరాన్ మూలకారణమని ఆరోపించారు. చాలా కాలంగా యావత్ ప్రపంచం ఇరాన్‌ను బుజ్జగిస్తూ వస్తోందని.. దానికి ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హూతీలు కూడా రెచ్చిపోయారు. టెల్ అవీవ్ లక్ష్యంగా యెమెన్ నుంచి మధ్యశ్రేణి హైపర్ సోనిక్ బాలిస్టిక్ క్షిపణి పాలస్తీనా–2ని ప్రయోగించారు. దీన్ని తాము యారో–3 రక్షణ వ్యవస్థతో అడ్డుకున్నామని ఐడీఎఫ్ తెలిపింది. డ్రోన్ దాడి కూడా చేశామని హూతీలు పేర్కొన్నారు. దీన్ని ఇజ్రాయెల్ ధ్రువీకరించలేదు. ఎర్రసముద్రంలోనూ మూడు అమెరికా యుద్ధనౌకలపై క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసినట్లు హూతీలు ప్రకటించారు. తమ శత్రువైన ఇజ్రాయెల్‌కు మద్దతుగా వెళుతున్న ఈ నౌకలను అడ్డుకోవడానికి దాడులు చేశామని తెలిపారు. తమ నౌకలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని అమెరికా తెలిపింది. మధ్యమార్గంలోనే క్షిపణులను అడ్డుకున్నామని తెలిపింది.

**700 దాటిన మృతుల సంఖ్య**

మరోవైపు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఉగ్ర సంస్థ ఇంకా ఇజ్రాయెల్‌పై రాకెట్లు ప్రయోగిస్తూనే ఉంది. హెజ్‌బొల్లా దాడిలో ఇజ్రాయెల్‌లో ఒకరికి గాయాలయ్యాయి. లెబనాన్ నుంచి వచ్చిన 4 డ్రోన్లను కూల్చివేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఈ వారం లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 700 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# సామాన్యులకు షాకింగ్ న్యూస్.. భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు



అమరావతి : దసరా పండుగకు ముందు నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యుడు భగ్గుమంటున్నాడు. కూరగాయల ధరలు, పప్పులు, నూనెలు, బియ్యం ఇలా ఒక్కటేమిటీ దేనిని పట్టుకున్నా షాక్ కొట్టేలా ఉంది పరిస్థితి. పిల్లల చదువులు, ఇంట్లో నిత్యావసర సరుకులు, ఇంటి కిరాయిలు ఇతర ఖర్చులకు అరకొర సంపాదించే సామాన్యుడి జీతం నెల తిరిగేసరికి ఆవిరైపోతుంది. ఇక దినసరి కూలీ సంగతి సరేసరి. నిత్యావసర సరుకులు పెరుగుదలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇష్టారీతిగా సరుకుల ధరలు పెరిగిపోతున్నాయి. ఫలితంగా సామాన్యుడు పెరిగిన ధరలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. గత కొంతకాలంగా పెరిగిన ధరలు, ఇతర వ్యయాలతో కుటుంబ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇంటి కిరాయిలు, పాలు, చక్కెర, పప్పులు, బియ్యం, కూరగాయలు, ఇలా ఒక్కటేమిటి అన్ని రకాల నిత్యావసర ధరలు భగ్గుమంటున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యుల నోట మాట రావడం లేదు. ప్రస్తుతం లీటరు నూనె ప్యాకెట్‌పై ఏకంగా రూ. 20 నుంచి రూ. 45కు పెరిగింది. బియ్యం ధరలు క్వింటాల్‌కు రూ. 300 నుంచి రూ. 500 పెరిగాయి. ఇక పప్పుల ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. అందులో భాగంగా కందిపప్పు కేజీ రూ. 150 నుంచి రూ. 175, పెసరపప్పు కేజీ రూ. 135 నుంచి రూ. 150, మినపప్పు రూ. 135 కి చేరింది. అల్లం కిలో రూ. 100 నుంచి రూ. 150 వరకు ఉంది. వెల్లుల్లి కిలో రూ. 300 నుంచి రూ. 360, ఎండు మిర్చి రూ. 200గా ఉంది. ఇక ఉల్లి ధరలు అయితే రూ. 60 నుంచి కిందకు దిగడం లేదు. అటూ కూరగాయల ధరలు కూడా అంతే ఉన్నాయి. దీంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

# రాజ్యసభ ఎంపికలో బిజెపికి షాక్ ఇచ్చిన చంద్రబాబు



అమరావతి : చంద్రబాబు రాజకీయ కసరత్తు ప్రారంభించారు. ఒకవైపు టీటీడీ లడ్డు వివాదం కొనసాగుతుండగానే నామినేటెడ్ పోస్టులు ప్రకటించారు. ఆగస్టులోనే ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. కానీ రకరకాల అడ్డంకులతో వాయిదా పడుతూ వస్తోంది. ఇంతలో విజయవాడకు వరదలు ముంచెత్తాయి. వరద సహాయ చర్యల్లో పాల్గొనడంతో కొద్దిరోజుల పాటు నామినేటెడ్ పదవుల భర్తీకి బ్రేక్ పడింది. అయితే తాజాగా 20 కార్పొరేషన్ పదవులను భర్తీ చేశారు చంద్రబాబు. టిడిపికి అధిక పదవులు కేటాయించారు. జనసేన తో పాటు బిజెపికి భాగస్వామ్యం కల్పించారు. ఈ తరుణంలో రాజ్యసభ పదవులపై దృష్టి పెట్టినట్లు సమాచారం. వైసీపీకి చెందిన మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు రాజ్యసభ సభ్యత్వం తో పాటు వైసీపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య సైతం రాజీనామా చేశారు. దీంతో ఈ మూడు రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. టిడిపి కూటమికి స్పష్టమైన బలం ఉండడం కు ఈ మూడు సీట్లను కూటమి దక్కించుకునే ఛాన్స్ ఉంది. అయితే ఈ మూడు రాజ్యసభ పదవులు ఎవరికి ఇస్తారు? అన్నది హాట్ టాపిక్. టిడిపి మాత్రమే ఈ మూడు స్థానాలు తీసుకుంటుందా? జనసేన కు సర్దుబాటు చేస్తుందా? లేకుంటే జాతీయ పార్టీ అయిన బిజెపికి కేటాయిస్తుందా? అన్నది తెలియాల్సి ఉంది. అయితే విశ్వసనీయ సమాచారం మేరకు టిడిపి రెండు రాజ్యసభ సీట్లు తీసుకుంటుందని.. జనసేనకు ఒకటి కేటాయిస్తుందని.. బిజెపికి ఎమ్మెల్సీ పోస్ట్ సర్దుబాటు చేస్తుందని తెలుస్తోంది.

**వైసీపీకి మాత్రమే ప్రాతినిధ్యం**

ప్రస్తుతం ఏపీ నుంచి రాజ్యసభలో ఒక్క వైసీపీకి మాత్రమే ప్రాతినిధ్యం ఉంది. ఇతర పార్టీలకు రాజ్యసభలో కనీస ప్రాతినిధ్యం లేదు. అత్యధిక స్థానాలతో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమికి ఇది లోటే. రాష్ట్రంలో ఓడిపోయిన వైసీపీకి రాజ్యసభలో 11 మంది సభ్యుల బలం ఉండేది. అయితే ఆ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీలు రాజీనామా చేశారు. ఈ విషయంలో టిడిపి కూటమి వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో.. వైసీపీ ఎంపీలు రాజీనామా చేశారన్నది బహిరంగ రహస్యం. తద్వారా వైసిపి బలం 8 కి తగ్గింది. కూటమి పార్టీల బలం మూడుకు చేరనుంది. ఇంకా వైసీపీ నుంచి ఇద్దరు ముగ్గురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. అదే జరిగితే వైసీపీ బలం తగ్గిపోవడం ఖాయం.

**ఉప ఎన్నిక అనివార్యం**

ప్రస్తుతం ఖాళీ అయిన మూడు రాజ్యసభ సీట్లకు ఉప ఎన్నిక అనివార్యం. దీంతో అందులో రెండు స్థానాలు టీడీపీ తీసుకుంటుందని.. మరో సీటు జనసేనకు కేటాయిస్తుందని ప్రచారం జరుగుతోంది. ఇక టిడిపి నుంచి రాజ్యసభ ఆశావహులు చాలామంది ఉన్నారు. కానీ చంద్రబాబు మాత్రం ఇద్దరిని ఎంపిక చేసినట్లు టాక్ నడుస్తోంది. గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ కు రాజ్యసభకు పంపిస్తారని ఒక టాక్ ఉంది. ఎన్నికల ముందు క్రియాశీలక రాజకీయాలనుంచి తప్పుకున్నారు గల్లా జయదేవ్. వైసిపి ప్రభుత్వ అరాచకాలు, వేధింపులతో ఆ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈసారి గుంటూరు నుంచి పోటీ చేసి ఉంటే గల్లా జయదేవ్ ఎంపీ కావడం ఖాయం. ఆయన కేంద్ర క్యాబినెట్లో సైతం చోటు దక్కించుకునేవారు. ఆయన స్థానంలో పోటీ చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ కు ఆ అవకాశం దక్కింది. అయితే పార్టీ క్లిష్ట సమయంలో అండగా ఉన్న జయదేవ్ కు పెద్దల సభకు పంపిస్తే న్యాయం చేస్తారని చంద్రబాబు భావిస్తున్నారు.

**అశోక్ కు ఖాయం**

మరోవైపు కేంద్ర మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజుకు రాజ్యసభ పదవి ఖాయమని ప్రచారం సాగుతోంది. టిడిపి ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్నారు అశోక్ గజపతిరాజు. ఏపీలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతిసారి మంత్రి పదవి దక్కించుకునేవారు. 2014లో మాత్రం విజయనగరం ఎంపీగా పోటీ చేసి గెలిచారు. కేంద్రమంత్రి అయ్యారు. అయితే ఈసారి పోటీ నుంచి తప్పుకున్నారు. తన కుమార్తెను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. అయితే వయసు రీత్యా ఆయనకు గౌరవప్రదమైన రిటైర్మెంట్ అవసరం. గవర్నర్ పోస్ట్ కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ చివరకు రాజ్యసభ పదవి ఇస్తారని తెలుస్తోంది.

**జనసేన నుంచి మెగా బ్రదర్**

జనసేనకు కేటాయించిన ఒక రాజ్యసభ పదవిని మెగా బ్రదర్ నాగబాబు కు కేటాయించేందుకు పవన్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. జనసేనకు నాగబాబు విశేష సేవలు అందించారు. 2019 ఎన్నికల్లో నరసాపురం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పోటీ చేస్తారని ప్రచారం సాగింది. సన్నాహాలు కూడా చేశారని టాక్ నడిచింది.

# హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం - ఇద్దరు ప్రయాణికులు నిద్రలోనే మృతి

అమరావతి : విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు మరణించగా, పదకొండు మందికి తీవ్ర గాయాలయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలంలోని ఎల్లంబావి గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఈ రోజు తెల్లవారు జామున ఈ ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న శ్రీకృష్ణ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటైనర్ లారీ వెనుకనుంచి బలంగా ఢీకొట్టడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఇద్దరు మరణించారు. మరణించిన ప్రయాణికులు ఇద్దరు నిద్రలో ఉన్నారు. కంటైనర్ ఢీకొని... ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ఇరవై మూడు మంది ప్రయాణికులు ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతదేహాలను చౌటుప్పల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. చనిపోయిన ఇద్దరు ప్రయాణికులు ఖమ్మం జిల్లా ఇల్లందుకు చెందిన సతీష్ కుమార్, తేజ లుగా పోలీసులు గుర్తించారు. గాయాలైన వారిని హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతి వేగంతోనే కంటైనర్ ఢీకొట్టడం వల్ల ఇంతటి ప్రమాదం జరిగిందని చెబుతున్నారు.

# పండగ చేసుకోండి.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆఫర్ ఇది



అమరావతి : ఏపీలో పల్లెపాలనపై దృష్టి పెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణాభివృద్ధి పై ఫుల్ ఫోకస్ పెట్టారు. వాస్తవానికి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం పదవితో పాటు హోం శాఖను దక్కించుకుంటారని అంతా ప్రచారం జరిగింది. కానీ తనకు ఇష్టమైన పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖలనుదక్కించుకున్నారు పవన్. గత మూడు నెలలుగా ఆ శాఖలపై సమీక్ష చేశారు. సమస్యలను గుర్తించారు. వాటి పరిష్కార మార్గానికి చేపట్టాల్సిన చర్యలను త్వరితగతిన తీసుకుంటున్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయితీల్లో ఏకకాలంలో గ్రామసభలు నిర్వహించారు. ప్రజాపయోగ పనులను గుర్తించారు. ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకొని నివేదికలు రూపొందించారు. వాటిని అనుసరించి పనులు చేపట్టాలని నిర్ణయించారు. తాజాగా అలా గుర్తించిన పనులను సత్తురమే మొదలు పెట్టాలని సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో పవన్ ప్రత్యేకంగా సమీక్షించారు. ముఖ్యంగా 15వ ఆర్థిక సంఘం, గ్రామ సభల్లో ఆమోదించిన పనుల ప్రారంభం గురించి కీలక చర్చలు జరిపారు. రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయితీల్లో గ్రామసభలు జరిగాయని.. అక్కడ ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి పనులకు ఆమోదముద్ర వేసినట్లు అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. అయితే ఎటువంటి జాప్యం లేకుండా పనులు ప్రారంభించాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**నిధుల రాక ప్రారంభం**

రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం నుంచి నిధుల రాక ప్రారంభమైంది. 15వ ఆర్థిక సంఘం నుంచి రూ. 1987 కోట్లు, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ. 4500 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం ఏపీకి కేటాయించింది. ఈ నేపథ్యంలోనే డిప్యూటీ సీఎం పవన్ అధికారులతో సమీక్షలు జరిపారు. అక్టోబర్ 14 నుంచి అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని కూడా ఆదేశాలు ఇచ్చారు. ఆ పనులను నిత్యం పర్యవేక్షించాలని కూడా ఆదేశాలు జారీ చేశారు.

**దసరా తరువాత పనులు**

దసరా అనంతరం గ్రామాల్లో పనులు ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 20 వరకు పండగ వాతావరణం లో పనులను ప్రారంభించాలని పవన్ ఆదేశించారు. ఆయా గ్రామాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని కూడా సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను సైతం పిలవాలని అధికారులకు ఆదేశించారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంబంధిత వెబ్సైటు, డాష్ బోర్డును సైతం ప్రారంభించారు. గ్రామాల్లో చేపట్టిన పనుల విషయంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని కూడా సూచించారు. ముఖ్యంగా నాణ్యతకు పెద్దపీట వేయాలన్నారు.

**పట్టుదలతో పవన్**

గ్రామీణాభివృద్ధి విషయంలో పవన్ పట్టుదలతో ఉన్నారు. ఒకేరోజు 13326 పంచాయితీల్లో ఏకకాలంలో గ్రామసభలు నిర్వహించగలరు. ప్రపంచస్థాయి గుర్తింపును పొందారు. గతంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అంతంత మాత్రమే నిధులు కేటాయించేవారు. కానీ పవన్ మాత్రం 100% నిధులు పెంచుతూ అందించారు. ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకే కేటాయించాలని తీర్మానించారు. ఒక్క రూపాయి కూడా వేరే పథకాలకు మళ్లించకుండా పవన్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పుడు ఏకంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం అవుతుండడంతో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# 'హైడ్రా' భయంతో మహిళ ఆత్మహత్య.. స్పందించిన కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్: కూకట్‌పల్లి యాదవ బస్తీలో గుర్రాంపల్లి బుచ్చమ్మ అనే మహిళ 'హైడ్రా' భయంతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గుర్రంపల్లి శివయ్య, బుచ్చమ్మ దంపతులకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. శివయ్య దంపతులు వారికి పెళ్లిళ్లు చేసి కట్నంగా తలో ఇల్లును రాసి ఇచ్చారు. అయితే జలాశయాల ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన ఇళ్లను హైడ్రా కూల్చివేస్తున్న విషయం తెలిసిందే. అయితే తమ బిడ్డలకు ఇచ్చిన ఇళ్లు కూల్చివేస్తారనే మనస్తాపంతో తల్లి బుచ్చమ్మ బలవన్మరణానికి పాల్పడినట్లు సమాచారం. ఈ సంఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా ఎవరికి ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. బుచ్చమ్మ ఆత్మహత్యపై కూకట్‌పల్లి ఇన్స్‌పెక్టర్‌తో మాట్లాడాను. శివయ్య దంపతుల కూతుర్లుకు రాసిచ్చిన ఇళ్లు కూకట్‌పల్లి చెరువుకు సమీపంలోనే ఉన్నప్పటికీ ఎఫ్‌టీఎల్ పరిధికి దూరంగా ఉన్నాయి. కూల్చివేతల్లో భాగంగా తమ ఇళ్లను కూలుస్తారనే భయంతో వారి కూతుర్లు బుచ్చమ్మను ప్రశ్నించారు. దీంతో మనస్తాపానికి గురైన బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనతో హైడ్రాకు సంబంధం లేదు. హైడ్రా గురించి మీడియాలో గానీ, సామాజిక మాధ్యమాల్లోగానీ భయాలు పుట్టించవద్దని కోరుతున్నాను. రాష్ట్రంలో జరుగుతున్న కూల్చివేతలను హైడ్రాకు ఆపాదిస్తున్నారు. కూల్చివేతలకు



సంబంధించి మూసీ పరిధిలో చేపట్టిన ఏ సర్వేలోనూ హైడ్రా భాగం కాలేదు. మూసి నదిలో శనివారం భారీగా ఇళ్లను కూల్చివేయబోతున్నట్లు నకిలీ వార్తలు విపరీతంగా ప్రచారం అవుతున్నాయి. కొన్ని సోషల్ మీడియా ఛానళ్లు ప్రత్యేక ఎజెండాతో హైడ్రాపై అవాస్తవ, నకిలీ వార్తలను ప్రచారం చేస్తున్నాయి. ఈ విషయాన్ని మీడియా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. హైడ్రా కూల్చివేతల గురించి అనవసర భయాలు వద్దు. పేదలు, మధ్యతరగతి ప్రజలు కూల్చివేతల వల్ల ఇబ్బందులు పడవద్దని, దీనికి సంబంధించి ప్రభుత్వం కచ్చితమైన సూచనలు జారీ చేసింది" అని రంగనాథ్ పేర్కొన్నారు.

# ఇదేం విడ్డూరమో.. ఈ 'ఉగ్ర'దేశం మాకు చెప్తోంది: పాక్‌కు భారత్ కౌంటర్





న్యూఢిల్లీ : భారత్ చేతిలో ఎన్నిసార్లు భంగపడినా.. దాయాది దేశం పాకిస్థాన్ మాత్రం తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితి వేదికగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి అక్కసు వెళ్లగక్కగా. మన దౌత్యవేత్త భవిక మంగళానందన్ గట్టిగా తిప్పికొట్టారు. పాక్ ప్రధాని షెహబాజ్ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తి, ఆర్టికల్ 370 రద్దుపై మాట్లాడుతూ.. ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గురించి మాట్లాడటమేంటో అని గట్టిగా కౌంటర్ ఇచ్చారు. "ఈ ప్రపంచ వేదిక దురదృష్టవశాత్తూ అవాస్తవాలను వినాల్సి వచ్చింది. పాకిస్థాన్ ప్రధాని భారతదేశం గురించి ప్రస్తావించడంపై నేను మాట్లాడుతున్నాను. పాక్ సుదీర్ఘకాలంగా సీమాంతర ఉగ్రవాదాన్ని పొరుగు దేశాలపై ఆయుధంగా ఉపయోగిస్తోందని అందరికీ తెలుసు. అలాంటి దేశం హింస గురించి మాట్లాడటం వంచనే అవుతుంది. ఎన్నికల్లో రిగ్గింగ్ చేసే దేశం.. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతోంది. వాస్తవమేంటంటే.. ఆ దేశం మా భూభాగాన్ని కోరుకుంటోంది. జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలకు అవాంతరం కలిగించేందుకు నిరంతరం ఉగ్రవాదాన్ని ఉపయోగిస్తోంది. మిలిటరీ సాయంతో నడుస్తూ, ఉగ్రవాదం విషయంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందిన పాక్.. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గురించి మాట్లాడటమా" అని భవిక తీవ్రంగా స్పందించారు. ఐరాస జనరల్ అసెంబ్లీ 79వ సెషన్‌లో సాధారణ చర్చ సందర్భంగా ఊహించినట్లుగానే షరీఫ్ జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంతో పాటు ఆర్టికల్ 370 గురించి మాట్లాడటం గమనార్హం. దాదాపు 20 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో తమ దేశంలోని సమస్యలను వదిలేసిన షరీఫ్.. కేవలం కశ్మీర్ గురించే సుదీర్ఘంగా మాట్లాడారు. పాలస్తీనా ప్రజల మాదిరిగానే జమ్మూకశ్మీర్ ప్రజలు కూడా స్వేచ్ఛ, నిర్ణయాధికారం కోసం పోరాడుతున్నట్లు వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370 రద్దును ప్రస్తావిస్తూ.. శాంతిస్థాపన కోసం 2019 ఆగస్టులో భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా చేపట్టిన చర్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఐరాస భద్రతా తీర్మానాలకు అనుగుణంగా కశ్మీర్ సమస్యపై శాంతియుత పరిష్కారం కోసం చర్చలు జరపాలన్నారు. ప్రపంచ వేదికలపై జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించి భంగపాటుకు గురికావడం పాకిస్థాన్‌కు కొత్తేమీ కాదు. గతంలోను పలుమార్లు ఆయా ఫోరమ్‌లలో చర్చిస్తున్న అంశాలు, వాటి ప్రాముఖ్యతతో

# Your actions are inexplicable, ex-bureaucrats tell Mamata Banerjee



The Constitutional Conduct Group, a group of former civil servants, on Wednesday told West Bengal Chief Minister Mamata Banerjee that some of her administrative actions in the rape and murder case of a junior doctor in Kolkata were inexplicable.In an open letter, the group said that it was concerned about the lack of answers to disturbing questions that the media and others had raised relating to the case and asked why and how there had been "so many missteps" by the Banerjee government.A 31-year-old postgraduate trainee was found dead at Kolkata's state-run RG Kar Medical College and Hospital on August 9. The incident has sparked protests across the country.The former bureaucrats said they hoped Banerjee would ensure that no person, irrespective of how highly-placed they may be, is protected in the matter."…we do find some of your actions inexplicable," read their letter. "[As the head of state government and health and home affairs] it was for you and your officers to take steps to prevent the commission of the crime, or solve it quickly before the CBI [Central Bureau of Investigation] stepped in. What is the point, then, in your leading protest marches? Who or what are you protesting against?"Banerjee also holds the Home and Hill Affairs, and Health and Family Welfare ministerial portfolios.On August 13, the Calcutta High Court transferred the rape and murder case to the Central Bureau of Investigation. The High Court had also asked the West Bengal government why it had initially registered the doctor's death as a suicide.The former civil servants said they were puzzled by Banerjee and that the Central Bureau of Investigation's inquiry must be completed by August 18 and that the "guilty persons should be hanged".They said that the comments were "obviously playing to the gallery" as investigations into such cases of serious crimes cannot be completed in a few days."Besides, all crimes have to be tried by the courts, and sentences on conviction can only be passed by them," the former bureaucrats said. "Demanding that the guilty persons be hanged will not influence the court's decision."The former bureaucrats asked Banerjee why the incident was reported to the junior doctor's parents in instalments, "first as illness, then as death, then as suicide, and only finally" as a case of rape and murder. "The Kolkata police have denied that they had told the parents that it was a case of suicide; if so, who did?" they asked.The retired civil servants said that the principal of the medical institute should have contacted the family and registered a first information report. "Not only did he not do this, he wanted to know why the doctor on duty had gone to sleep in the seminar room, knowing fully well that there was no place for the doctors on duty to rest at night," they said.They also asked why the principal had been transferred from the medical institute, only to be appointed to the position at another college in Kolkata.The parents of the trainee doctor "seem to have reported that other junior doctors were complicit" in the rape and murder, they said. If true, this is a serious matter and the strictest action must be taken against them and "prevent the possibility of anything like this happening" again."It is widely rumoured that a racket, involving sex, drugs, human organs and medical waste was being run in the RG Kar Hospital and that the unfortunate victim of this case had reported these facts to her seniors, but no action was taken," the former bureaucrats said. "If this is a wild allegation maliciously reported in a section of the media, why has it not been appropriately countered by the state government?"The Constitutional Conduct Group also questioned why the protesting junior doctors had specifically asked for action to be taken against the former principal, the medical superintendent, the dean of students' affairs and the head of the chest medicine department. "Why have they singled out these personnel?" they asked.Taking suo motu cognisance of the case, the Supreme Court on Tuesdaydirected the central investigating agency to submit a status report by Thursday. It also constituted a National Task Force of doctors to recommend measures to ensure safety in the workplace for medical professionals.Meanwhile, the state government on Wednesday removed Suhrita Paul, who was appointed the principal of the institute days after the protests started, The Indian Express reported. Manas Kumar Bandyopadhyay was made the new principal of the college.The hospital's Medical Superintendent and Vice-Principal Dr Bulbul Mukhopadhyay was replaced by Saptarshi Chatterjee.The Kolkata Police also suspended three of its officials in connection with the vandalism and assault on protestors at the medical institute on August 15.On August 16, the Calcutta High Court criticised the lack of security measures in place to stop the violence. The state government told the High Court that security arrangements were in place at the medical college, but police personnel had been overwhelmed by the mob.

# Why PM Modi is Taking a 20-Hour Train Instead of Flight for 7-Hour Visit to Ukraine?




Prime Minister Narendra Modi is currently on a visit to Poland. Following this, PM Modi will be travelling to Ukraine on August 23. However, instead of taking a flight to Kiev, he is travelling from Poland to Ukraine on a special train.The train, known as Train Force One is known for its luxury facilities and world class service. Interestingly, PM Modi will undertake this 20-hour overnight train journey for his seven-hour long visit to the Ukrainian capital.The reason behind this long train journey is that all airports in Ukraine are closed owing to the Russia-Ukraine war. Hence, travel by train is considered to be a safe option.Prime Minister Modi will leave for Kyiv Thursday evening, as per Indian time. During his visit to Ukraine, PM Modi will meet President Volodymyr Zelenskyy. It is expected that important defense deals will also be signed between the two countries during PM Modi's visit.PM Modi is not the only person to travel to Ukraine by Train Force One. Several other international personalities have traveled by this train during the ongoing Ukraine-Russia war. Earlier, US President Joe Biden has traveled to Ukraine by this special train. In 2022, French President Emmanuel Macron as well as German Chancellor Olaf Scholz and former Italian Prime Minister Mario Draghi has travelled to Ukraine by this train.Originally built in 2014 for tourists in Crimea, this train has a beautiful, modern interior, which looks like a high-end hotel on wheels. The train features a large table for important meetings, a plush sofa and a wall-mounted TV. Arrangements have also been made for sleeping and resting.The train has advanced security measures to protect its VIP passengers. From armored windows to secure communication systems, Train Force One is designed to handle the most challenging scenarios. The train is equipped with surveillance systems, a secure communication network and a dedicated team of security personnel.Modi, who is visiting Ukraine at the invitation of President Zelenskyy, has said that he will share with the Ukrainian leader perspectives on peaceful resolution of the ongoing conflict.PM Modi's visit to Kyiv comes nearly six weeks after his high-profile trip to Moscow which triggered criticism from the US and some of its Western allies.

# CCTV Caught Rape-Murder Accused Staring at RG Kar Victim Day Before Crime, Then He Struck Well Past Midnight

The noose is tightening around Sanjay Roy, the accused in the RG Kar Hospital rape and murder case, after CCTV footage, his "confession", and scientific evidence established his presence near the 31-year-old victim a day before the crime.Sources told CNN-News18 that Roy, during his interrogation by Kolkata Police, confessed that he had observed the victim at the chest medicine ward on August 8, a day before the crime. CCTV footage of the ward also corroborates that Roy - a 33-year-old civic volunteer who had easy access to the hospital - was in the ward at around 11am - the same time when the victim and four other junior doctors were present in the ward."The CCTV footage captures Roy glaring towards them," the sources added.The Central Bureau of Investigation (CBI) is taking on record the statements of the four doctors to understand if anyone observed Roy in the ward.Evidence so far suggests the victim entered the seminar hall at around 1am on August 9. She was last seen at 2.30am when, according to sources, a junior doctor revealed speaking to her at the seminar hall. The doctor added that the 31-year-old "went back to sleep" after their conversation.Roy has been captured on CCTV, entering the hospital at 4am and the agency suspects that the crime is likely to have been committed around this time.




**'SEXUAL PERVERT, NO REMORSE'**

Sources in the agency, which is probing the heinous crime that has sparked massive outrage, said Roy appears to be a "sexual pervert" with "animal-like instincts" who has shown no remorse during his questioning.The sources added that Roy, while confessing to the crime, narrated the sequence of events without a hint of emotion during his psychometric tests.The post-mortem report of the 31-year-old doctor said her death was primarily due to "manual strangulation associated with smothering". It said that the doctor had abrasions on her cheeks, lips, nose, neck, arms and knees - and the "evidence of forceful penetration/insertion in her genitalia". Her family and a section of experts have told the media that they suspect the involvement of multiple people, though investigators are yet to comment on this.Roy's involvement in the brutal crime has also thrown up questions such as how he had easy access to the hospital's wings and how he could roam around the premises by introducing himself as a police official despite being a civic volunteer - a member of an informal state-wide unit created by the ruling Trinamool Congress (TMC) that helps police in traffic management and crowd management during events.

**'WOULD BEAT HIS WIFE'**

Since the case hit headlines, several people have shared stories of Roy's misdemeanour, including his former mother-in-law.The woman claimed that Roy would beat his then wife and alleged that he "bashed" his three-month pregnant wife, causing a miscarriage. She also demanded that Roy be "hanged" for his crime.Probe into Roy has revealed that he had multiple failed marriages. Cops also found porn on his mobile phone and several media reports indicate he drank and visited two brothels before unleashing brutality on the trainee doctor.Sources indicate that Roy had a history of inappropriate behaviour with women at the hospital.




# దేవర.. ఈ సెంటిమెంట్ కలిసొచ్చేనా?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'దేవర' మూవీకి మొదటి రోజు వరల్డ్ వైడ్ గా మాసివ్ రెస్పాన్స్ వచ్చిందని తెలుస్తోంది. ఈ సినిమా ఏకంగా 170 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ ని ఫస్ట్ డే అందుకుందని మేకర్స్ ఒక పోస్టర్ అయితే విడుదల చేశారు. అంటే ఫస్ట్ డే కలెక్షన్స్ పరంగా సోలోగా ఎన్టీఆర్ కెరియర్ లోనే ఇవి హైయెస్ట్ అని చెప్పొచ్చు. అలాగే ఈ ఏడాది ఇండియాలో సెకండ్ హైయెస్ట్ ఫస్ట్ డే కలెక్షన్స్ రికార్డ్ ని కూడా ఈ మూవీ సొంతం చేసుకుందని తెలుస్తోంది.మొదటి రోజు మెజారిటీ ఫ్యాన్స్ ఈ సినిమాని చూశారు. వారి నుంచి అయితే సినిమాకి ఫుల్ పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఫ్యాన్స్ ఆద్యంతం ఎన్టీఆర్ స్క్రీన్ ప్రెజెన్స్ ని ఆస్వాదిస్తున్నారు. అయితే క్రిటిక్స్, సాధారణ ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. మాస్ యాక్షన్ కథలు ఇష్టపడేవారికి మాత్రం 'దేవర' నచ్చుతుందని అంటున్నారు. ఫ్యాన్స్ ఎన్టీఆర్ ని ఎలా అయితే తెరపై చూడాలని అనుకున్నారో కొరటాల ఆ విధంగా ప్రెజెంట్ చేసాడనే మాట వినిపిస్తోంది.కథ పరంగా కొంత మైనస్ ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇదిలా ఉంటే 'దేవర' సినిమాకి ఓ సెంటిమెంట్ ప్రధాన బలంగా మారబోతోందనే టాక్ వినిపిస్తోంది. ఎన్టీఆర్ కెరియర్ లో హీరోగా చేసిన రెండో సినిమా 'స్టూడెంట్ నెంబర్ 1' 2001 సెప్టెంబర్ 27న థియేటర్స్ లో రిలీజ్ అయ్యింది. ఈ చిత్రానికి ఆరంభంలో మిక్స్డ్ రివ్యూలు వచ్చాయి. వారాంతం తర్వాత సినిమాకి ఆదరణ పెరిగింది. లాంగ్ రన్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ గా 'స్టూడెంట్ నెంబర్ 1' చిత్రం నిలిచింది.ఇప్పుడు 'దేవర' సినిమాకి కూడా మొదటి రోజు మిక్స్డ్ రివ్యూలు వచ్చాయి. అయితే ఫ్యాన్స్ మాత్రం ఈ సినిమాపై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. మేకర్స్ కూడా మూవీకి వచ్చిన రెస్పాన్స్ చూసి హ్యాపీగా ఉన్నారు. సక్సెస్ మీట్ కూడా ఏర్పాటు చేశారు. అయితే ఎన్టీఆర్ క్రేజ్ నేపథ్యంలో ఈ రెండు రోజులు 'దేవర' సినిమాకి మంచి వసూళ్లు వచ్చే అవకాశం ఉంది. వారాంతం తర్వాత సినిమా ఏ మేరకు ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందనే దానిపై లాంగ్ రన్ కలెక్షన్స్ ఆధారపడి ఉంటాయి.అక్టోబర్ 2 లేదా 3వ తేదీ నుంచి దసరా హాలిడేస్ మొదలు కాబోతున్నాయి. ఈ హాలిడేస్ 'దేవర' కి ప్లస్ అయ్యే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు భావిస్తున్నారు. అయితే సినిమాకి వచ్చిన నెగిటివిటీని వీలైనంత వరకు తగ్గించి పాజిటివ్ వైబ్ ని జనాల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నం మేకర్స్ చేయాల్సిన అవసరం ఉందనే మాట వినిపిస్తోంది.

# తొలిప్రేమ దర్శకుడు మళ్ళీ ఇన్నాళ్ళకు



ఒకప్పుడు బిగ్గెస్ట్ హిట్స్ అందుకున్న కొందరు టాలెంటెడ్ డైరెక్టర్స్ ఒక్కసారిగా మాయమైన విషయం తెలిసిందే. ఎవర్ గ్రీన్ హిట్స్ అందించిన దర్శకులు తరువాత చెప్పుకోదగ్గ సక్సెస్ లు అందుకోలేకపోయారు. ఫామ్ కోల్పోయి మెల్లగా అవకాశాలకి దూరమయ్యారు. అలాంటి వారిలో కరుణాకరన్ ఒకరు. పవర్ స్టార్ పవన్ కెరియర్ బెస్ట్ సినిమాలలో ఒకటైన 'తొలిప్రేమ' తో కరుణాకరన్ దర్శకుడిగా పరిచయం అయ్యాడు.కంప్లీట్ లవ్ స్టోరీతో తెరకెక్కిన ఈ సినిమా 1998లో ఒక ఊపు ఊపింది. కుర్రాళ్ళు అయితే ఈ చిత్రానికి విపరీతంగా కనెక్ట్ అయిపోయారు. ఆ సినిమాలో హీరోయిన్ ఇంట్రడక్షన్ సీన్ అయితే ఆల్ టైం బెస్ట్ సీక్వెన్స్ లలో ఒకటిగా నిలిచింది. చాలా సినిమాలలో అదే థీమ్ లో హీరోయిన్ క్యారెక్టర్స్ ని దర్శకులు పరిచయం చేశారు. అమ్మాయిలకి కూడా 'తొలిప్రేమ' ఫేవరేట్ చిత్రంగా మారిపోయింది. ఇప్పటికి పవన్ కళ్యాణ్ 'తొలిప్రేమ' సినిమా చూస్తే ఫ్రెష్ ఫీలింగ్ అందిస్తుంది.దీని తర్వాత కరుణాకరన్ 'వాసు', 'ఉల్లాసంగా ఉత్సాహంగా', 'డార్లింగ్' లాంటి సినిమాలతో సక్సెస్ లు అందుకున్నాడు. కరుణాకరన్ చివరిగా సాయి ధరమ్ తేజ్ తో 'తేజ్ ఐలవ్ యు' అనే సినిమాని 2018లో చేశారు. ఇది కూడా ప్రేమకథతోనే తెరకెక్కిన ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ఈ చిత్రం తరువాత కరుణాకరన్ నుంచి మూవీస్ రాలేదు. ఆరేళ్ళ గ్యాప్ తీసుకున్న కరుణాకరన్ ప్రస్తుతం కొత్త సినిమాకి రెడీ అవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. దిల్ రాజు అతనికి మళ్ళీ అవకాశం ఇచ్చారంట.రీసెంట్ గా తన స్టైల్ లో ఓ ప్రేమ కథని కరుణాకరన్ దిల్ రాజుకి నేరేట్ చేశారని తెలుస్తోంది. ఈ కథ దిల్ రాజుకి కూడా బాగా నచ్చడంతో అతనికి ఛాన్స్ ఇచ్చారంట. దిల్ రాజు తన ఫ్యామిలీ హీరో ఆశీష్ తో ఈ చిత్రాన్ని చేయాలని ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. త్వరలో ఈ సినిమాకి సంబంధించిన అఫీషియల్ ప్రకటన వచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలలో ప్రచారం జరుగుతోంది.కరుణాకరన్ చివరిగా 'డార్లింగ్' సినిమాతో ప్రభాస్ కి హిట్ ఇచ్చాడు. ఆ తరువాత అతని నుంచి వచ్చిన మూడు సినిమాలు ఫెయిల్ అయ్యాయి. దీంతో లాంగ్ గ్యాప్ తీసుకొని ఓ మంచి కథని సిద్ధం చేసుకొని మరల గ్రాండ్ సక్సెస్ కొట్టాలని కరుణాకరన్ అనుకుంటున్నారంట. మరి దిల్ రాజు బ్యానర్ లో దొరికిన ఈ ఛాన్స్ ని కరుణాకరన్ ఏ విధంగా యూజ్ చేసుకుంటాడో చూడాలి.

# దేవరలో దసరా విలన్.. ఎందుకిలా చేశారు?



అన్నయ్యుం రసూలం, ఇష్క్, లవ్, జిగర్తండా డబుల్ ఎక్స్, భీష్మ పర్వం వంటి పలు సినిమాలతో మాలీవుడ్ లో యాక్టర్ షైన్ టామ్ చాకో ఎలాంటి గుర్తింపు సంపాదించుకున్నారో తెలిసిందే. నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల కాంబోలో వచ్చిన దసరా మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. సినిమాలో విలన్ గా కనిపించి ఆడియన్స్ ను మెప్పించారు. డెబ్యూ మూవీతోనే మంచి హిట్ అందుకున్నారు.ఆ తర్వాత యంగ్ హీరో నాగశౌర్య రంగబలి మూవీలో విలన్ గానే కనిపించారు షైన్ టామ్ చాకో. కానీ కంటెంట్ క్లిక్ అవ్వకపోవడంతో మూవీ డిజాస్టర్ గా మారింది. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ హీరోగా వచ్చిన దేవర పార్ట్-1లో నటించారు. మాస్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన మూవీ.. సెప్టెంబర్ 27వ తేదీన గ్రాండ్ గా విడుదలైంది. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.170 కోట్లకు పైగా వసూలు చేసిన ఆ సినిమాలో ఓ రోల్ లో కనిపించారు చాకో.కానీ షైన్ చాకోను మేకర్స్ సరైన రీతిలో వాడుకోలేదని సోషల్ మీడియాలో ఇప్పుడు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. స్కోప్ లేని పాత్ర కావడంతో కొన్ని సీన్లలో మాత్రమే ఆయన కనిపించారని చెబుతున్నారు. ముఖ్యంగా విలన్ భైర రోల్ చేసిన సైఫ్ అలీఖాన్ గ్యాంగ్ ను చాలా పెద్దగా మేకర్స్ డిజైన్ చేశారని, కాబట్టి ఆ గ్యాంగ్ లో చాకో కలిసిపోయారని అంటున్నారు. స్పెషల్ గా ఆయన రోల్ ఇంపాక్ట్ కనిపించలేదని అభిప్రాయపడుతున్నారు.అయితే సినిమాలో ఇంటర్వెల్ సీక్వెన్స్ లో హీరో చేతిలో కత్తిపోటుకు గురైన టిమ్ చాకో.. ఆ తర్వాత మళ్లీ ఓసారి కనిపిస్తారు. దీంతో ఆయన పాత్రకు దేవర సీక్వెల్ లో ప్రాధాన్యమున్నట్లు తెలుస్తోంది. చనిపోయిన వ్యక్తి ఎలా బతికాడనే డౌట్ ను మేకర్స్.. సెకండ్ పార్ట్ లో క్లియర్ చేయనున్నట్లు అర్థమవుతుంది. కానీ దేవర పార్ట్-2 షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తారనేది మేకర్స్ ఇంకా అనౌన్స్ చేయలేదు. కాస్త టైమ్ పట్టేట్లు కనిపిస్తుంది.ఇక.. టిమ్ చాకో చేతిలో దేవర సీక్వెల్ కాకుండా మరో తెలుగు ప్రాజెక్ట్ లేదు. అవకాశాలు వచ్చాయో లేదో తెలియదు కానీ.. ఎలాంటి కమిట్మెంట్ ఇవ్వలేదు. ఏదేమైనా.. టిమ్ చాకో వంటి విలక్షణమైన నటులకు మంచి స్కోప్ ఉన్న రోల్స్ ఇవ్వాలని సినీ ప్రియులు కోరుతున్నారు. యాక్టింగ్ మీద మంచి పట్టున్న క్యారెక్టర్ ఆర్టిస్టులను మాలీవుడ్ నుంచి తీసుకురావడమే కాదు.. ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు.

# 'సత్యం సుందరం' మూవీ రివ్యూ




**నటీనటులు: కార్తి-అరవింద్ స్వామి-శ్రీ దివ్య-దేవదర్శిని-రాజ్ కిరణ్-జయప్రకాష్ తదితరులు**
**సంగీతం: గోవింద్ వసంత**
**ఛాయాగ్రహణం: మహేంద్రన్ జయరాజు**
**నిర్మాతలు: జ్యోతిక-సూర్య**
**రచన-దర్శకత్వం: సి.ప్రేమ్ కుమార్**

**తెలుగులో మంచి ఫాలోయింగ్ ఉన్న తమిళ కథానాయకుల్లో కార్తి ఒకడు. అతను.. అరవింద్ స్వామి ముఖ్య పాత్రలు పోషించిన కొత్త చిత్రం.. సత్యం సుందరం. '96' ఫేమ్ సి.ప్రేమ్ కుమార్ రూపొందించిన ఈ సినిమా ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:**సత్యం (అరవింద్ స్వామి) గుంటూరు దగ్గర తాను ఉన్న ఊరిని యుక్త వయసులో వదిలి వెళ్లాల్సి వస్తుంది. దగ్గరి బంధువులే మోసం చేయడంతో అతడి కుటుంబం తమకెంతో ఇష్టమైన ఇంటిని కోల్పోతుంది. దీంతో ఆ ఊరిలో ఉండలేక వైజాగ్ వెళ్లిపోతుంది. ఆ బాధతో ఆ ఊరికి పూర్తిగా దూరమైన సత్యం.. తనకెంతో ఇష్టమైన చెల్లెలి పెళ్లి కోసం తప్పనిసరి పరిస్థితుల్లో తన సొంత ఊరికి తిరిగొస్తాడు. ఈ క్రమంలో అతడికి సుందరం (కార్తి)తో పరిచయం అవుతుంది. తనతో సాగే ప్రయాణంలో సత్యం ఎదుర్కొన్న అనుభవాలేంటి.. దీంతో అతడి జీవితంలో వచ్చిన మార్పేంటి.. అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:**సినిమా అంటే ఇలాగే ఉండాలి.. కథను ఇలాగే చెప్పాలి.. తెరపై ఇదే చూపించాలి.. సన్నివేశాలు ఇలాగే తీయాలి.. అంటూ నిబంధనలేమీ లేవు. తెర మీద కనిపించేది చూసి ప్రేక్షకుడు అనుభూతి చెందడం అన్నింటికంటే ప్రధానం. ఊహకందని అద్భుతాలను తెర మీద కళ్లు చెదిరే రీతిలో ఆవిష్కరిస్తే చూసి అబ్బురపడే ప్రేక్షకులు.. మన జీవితాల్లో జరిగే చిన్న చిన్న విషయాలను అందంగా.. హృద్యంగా చూపించినా చూసి మైమరిచిపోతారు. కానీ ఈ రెండో కోవకు చెందిన కథలను రాయడానికి.. నరేట్ చేయడానికి గొప్ప అభిరుచి.. ప్రత్యేకమైన నైపుణ్యం ఉండాలి. సినిమాటోగ్రాఫర్ టర్న్డ్ డైరెక్టర్ సి.ప్రేమ్ కుమార్ '96'లో అలాంటి అభిరుచిని.. నైపుణ్యాన్నే చూపించాడు. కథగా చూస్తే '96' సగటు ప్రేమకథలా అనిపించినా.. బ్యూటిఫుల్ మూమెంట్స్ ను ఏర్చి కూర్చి.. ప్రేక్షకులకు ఒక అనిర్వచనీయమైన అనుభూతిని ఇచ్చాడు ప్రేమ్ కుమార్. అప్పుడు ఓ అబ్బాయి-అమ్మాయి మధ్య స్వచ్ఛమైన ప్రేమ బంధాన్ని హృద్యంగా ఆవిష్కరించిన ప్రేమ్ కుమార్.. ఇప్పుడు చిన్నతనంలో విడిపోయి చాన్నాళ్ల తర్వాత కలిసి ఇద్దరు దూరపు బంధువుల మధ్య ఒక రోజు సాగే ప్రయాణాన్ని తనదైన శైలిలో అంతే హార్ట్ టచింగ్ గా తీర్చిదిద్దాడు. ఇందులోనూ పెద్దగా కథేమీ ఉండదు. కానీ ప్రేక్షకులను నవ్విస్తూ. కదిలిస్తూ '96' లాగే ఒక మంచి మెమొరీగా మిగులుతుంది 'సత్యం సుందరం'.

'సత్యం సుందరం' ఒక్క రోజులో అయిపోయే కథ. ఆ స్టోరీ గురించి సింపుల్ గా చెప్పాలంటే.. బంధువులు చేసిన మోసం వల్ల తన ఇంటిని కోల్పోయి వేరే ఊరికి వెళ్లిపోయిన వ్యక్తి ఓ పెళ్లి కోసం చాలా ఏళ్ల తర్వాత ఆ ఊరికి వెళ్లి.. ఆ పెళ్లి చూస్తాడు. చాన్నాళ్ల తర్వాత ఆ పెళ్లిలోనే కలిసిన ఓ వ్యక్తితో ఒక రాత్రి సాంగత్యం చేస్తాడు. ఆ చిన్న ప్రయాణంలో అవతలి వ్యక్తి ఇతడిలో ఏం మార్పు తెచ్చాడన్నదే ఈ కథాంశం. కార్తి లాంటి స్టార్ హీరోను పెట్టి ఇంత సింపుల్ కథతో సినిమా తీయడమే పెద్ద విశేషం. ఐతే ఎక్కడా కార్తి అనే హీరో కాకుండా.. సుందరం అనే నిష్కల్మషమైన ఒక సగటు పల్లెటూరి కుర్రాడు మాత్రమే తెరపై కనిపిస్తాడు. సినిమాలో సత్యం పాత్రకు అనిపించినట్లే.. తొలి పరిచయంలో చిరాగ్గా అనిపించి.. ఆ తర్వాత ఇతనేదో గమ్మత్తుగా ఉన్నాడే అనిపించి.. చివరికి మనిషి అంటే ఇతను.. బతికితే తనలా బతకాలి అనిపించే అద్భుతమైన పాత్ర కార్తిది. లేటుగా ఎంట్రీ ఇచ్చినా.. ఆ పాత్ర ప్రవేశంతో 'సత్యం సుందరం' ఒక జాలీ-ఎమోషనల్ రైడ్ లాగా మారుతుంది. ఓవైపు నవ్విస్తూ.. అక్కడక్కడా కదిలిస్తూ.. మధ్య మధ్యలో ప్రేక్షకులను వెనుకటి రోజుల్లోకి తీసుకెళ్లి ఒక నోస్టాల్జిక్ ఫీలింగ్ ఇస్తూ అనేక అనుభూతులను పంచుతాడు ప్రేమ్ కుమార్.

కమల్ హాసన్ మైల్ స్టోన్ మూవీస్ లో ఒకటైన 'సత్యమే శివం' సినిమాతో 'సత్యం సుందరం'ను పోల్చవచ్చు. పేరులోనే కాక ప్రధాన పాత్రలు.. వాటి మధ్య ఒక జర్నీని చూపించడంలో కమల్ మూవీని ప్రేమ్ కుమార్ స్ఫూర్తిగా తీసుకున్నట్లున్నాడు. ఐతే ఇక్కడ కథ పరిధి చాలా చిన్నది. దాని గురించి ప్రత్యేకంగా మాట్లాడుకునేంత విషయం కూడా లేదు అందులో. అయినా సరే ప్రేక్షకులు కథ గురించి పెద్దగా పట్టించుకోరు. చాలా సింపుల్ గా అనిపిస్తూనే హార్ట్ టచింగ్ అనిపించే సన్నివేశాలు ప్రేక్షకులను డ్రైవ్ చేస్తాయి. పెళ్లికూతురికి బహుమతిగా తీసుకొచ్చిన వస్తువులను స్టేజ్ మీదే ఆమెకు తొడిగే ఓ సన్నివేశం దర్శకుడిది ఎంత గొప్ప అభిరుచో చాటుతుంది. ముందు చిరాగ్గా మొదలయ్యే ఈ సన్నివేశం.. చివరికి ప్రేక్షకుల కళ్లలో నీళ్లు తెప్పించేంత హృద్యంగా మారుతుంది. ఇలాంటి ఎమోషనల్ మూమెంట్స్ మరి కొన్ని ప్రేక్షకులను కదిలిస్తాయి. కానీ ఎక్కడా మెలో డ్రామా పెరగకుండా.. సినిమా భారంగా మారకుండా.. లైటర్ వీన్లో సాగడం పెద్ద ప్లస్. ప్రథమార్ధంలో ఎక్కువగా సరదా సన్నివేశాలతోనే సాగే 'సత్యం సుందరం'.. ద్వితీయార్ధంలో ఎక్కువగా భావోద్వేగాల మీద నడుస్తుంది. ఒక సైకిల్ తన జీవితంలో తెచ్చిన మార్పును గుర్తుంచుకుని అది తనకు దక్కడానికి కారణమైన వ్యక్తి మీద అమితమైన ప్రేమాభిమానాలు పెంచుకుని తన కోసం ఏం చేయడానికైనా సిద్ధపడే కార్తి పాత్ర.. సంబంధిత సన్నివేశాలు ప్రేక్షకులను కదిలిస్తాయి. ఎక్కడా పనిగట్టుకుని సందేశాలు ఇవ్వడం.. క్లాసులు పీకడం లాంటిది చేయకున్నా.. మనం ఎలా బతుకుతున్నామో గుర్తు చేస్తూ.. ఎలా బతకాలో నేర్పించే ఒక పాఠంలా అనిపిస్తుంది 'సత్యం సుందరం'. అందరి జీవితాల్లో జరిగేవే అయినా.. మనం పెద్దగా పట్టించుకోని... ఆగి ఆలోచించని చిన్న చిన్న విషయాలనే ఇందులో చాలా హృద్యంగా చూపించి అనిర్వచనీయమైన అనుభూతిని పంచుతాడు ప్రేమ్ కుమార్. నరేషన్ స్లో అనేది ఒక కంప్లైంట్ లాగా చెప్పొచ్చు. కానీ ఈ కథను ఇలాగే చెబితేనే కరెక్ట్ అనిపిస్తుంది. కార్తి-అరవింద్ స్వామి కాంబినేషన్లో సినిమా అంటే కథ గురించి ఎక్కువ ఊహించుకోకుండా.. ఇందులోని బ్యూటిఫుల్ మూమెంట్స్ ను ఆస్వాదించడానికి సిద్ధపడాలి. జ్ఞాపకాలను నెమరువేసుకోవడాన్ని ఇష్టపడే ప్రతి ఒక్కరికీ ఈ సినిమా నచ్చుతుంది.

**నటీనటులు:**కార్తి ఎంత ప్రత్యేకమైన నటుడో ఈ సినిమాతో మరోసారి రుజువైంది. స్టార్ ఇమేజ్ పక్కన పెట్టి ఒక పల్లెటూరి వ్యక్తిగా అతను ఒదిగిపోయిన తీరు అద్భుతం. ఈ పాత్ర కోసం తన బాడీ లాంగ్వేజ్.. అలాగే డైలాగ్ డెలివరీ మార్చుకున్నాడు. కల్మషం లేని.. అమాయకత్వం ఉట్టిపడే సుందరం పాత్రను అతను ఎంత గొప్పగా చేశాడో మాటల్లో చెప్పడం కష్టం. ఈ పాత్ర థియేటర్ నుంచి వచ్చాక కూడా చాన్నాళ్ల పాటు వెంటాడుతుంది. కార్తి కెరీర్లోనే దీన్ని చాలా ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. ఎంతో శ్రద్ధగా తెలుగులో అతను డైలాగులు చెప్పిన తీరు ముచ్చటగొలుపుతుంది. అరవింద్ స్వామి కూడా సత్యం పాత్రలో చాలా బాగా నటించాడు. ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వం ఉన్న పాత్రలో అందుకు తగ్గట్లుగా కొలిచినట్లు నటించాడు అరవింద్. కార్తి-అరవింద్ ఇద్దరూ ఒకరితో ఒకరు పోటీ పడి నటించారు. గొప్పగా ఎమోషన్లను పండించారు. శ్రీదివ్య.. దేవ దర్శిని చిన్న చిన్న పాత్రల్లోనే చక్కగా నటించారు. రాజ్ కిరణ్.. జయప్రకాష్.. మిగతా నటీనటులు కూడా బాగా చేశారు.

**సాంకేతిక వర్గం:**'96'లో మాదిరే గోవింద్ వసంత మరోసారి హార్ట్ టచింగ్ మ్యూజిక్ ఇచ్చాడు. పాటల్లో మరీ చార్ట్ బస్టర్స్ లేవు కానీ.. సందర్భానుసారంగా.. ఆహ్లాదకరంగా.. హృద్యంగా సాగుతాయి. నేపథ్య సంగీతం కూడా మంచి ఫీల్ తో సాగింది. మహేంద్రన్ జయరాజు సినిమాటోగ్రఫీలో అభిరుచి కనిపిస్తుంది. విజువల్స్ చాలా ప్లెజెంట్ గా అనిపిస్తాయి. నిర్మాణ విలువలు సినిమాకు తగ్గట్లుగా ఉన్నాయి. రైటర్ కమ్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్.. తన జీవిత అనుభవాల నుంచే కథలు రాసి వాటిని అందంగా తెరపై ప్రెజెంట్ చేస్తున్న ఫీలింగ్ కలుగుతుంది. ఈ సినిమాలో కనిపించేవి అందరి జీవితాల్లో జరిగే.. జరుగుతున్న విషయాలే కానీ.. వాటిని ఇంత అందంగా.. హృద్యంగా తెరపై చూపించడం.. వాటి చుట్టూ ఇంత బాగా కథ అల్లడం.. ప్రేక్షకుల్లో భావోద్వేగం కలిగించడం చిన్న విషయం కాదు. కథ పలుచనగా అనిపించినా.. అది వేసే ఇంపాక్ట్ మాత్రం బలమైంది. రచయితగా.. దర్శకుడిగా ప్రేమ్ కుమార్ మరోసారి గొప్ప అభిరుచిని చూపించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com